
# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 266, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 10 - డిసెంబర్ - 2024


## ఢిల్లీలో 40కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు.. విద్యార్థులను వెనక్కి పంపిన యాజమాన్యాలు



ఆర్‌కే పురంలోని డీపీఎస్, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూళ్లకు బాంబు బెదిరింపు

గుర్తు తెలియని వ్యక్తుల నుంచి రెండు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్

పాఠశాలల్లో డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ బృందాలు, స్థానిక పోలీసుల సోదాలు

## జైలు కాదది మానవ వధశాల.. సిరియాలోని సేద్నయా జైలులో దారుణాలు..



ఒక్క ఫస్ట్ ఫ్లోర్ లోనే 30 వేల మంది ఖైదీలు

ఖైదీలందరినీ విడుదల చేసిన తిరుగుబాటుదారులు

సేద్నయా ఓ నరక కూపమని చెబుతున్న బాధితులు

## మహా కుంభమేళాకు 13వేల రైళ్లను నడిపించనున్న రైల్వే.. కలర్ కోడింగ్ విధానం అమలు..!



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది జరుగనున్న మహా కుంభమేళా కోసం భారతీయ రైల్వే భారీగా రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. దాదాపు 45 రోజుల పాటు 34వేల రైళ్లను అందుబాటులోకి తీసురానున్నది. మహా కుంభం జనవరి 13న పుష్య పౌర్ణమి రోజున మొదలై.. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజున ముగుస్తుంది.

## తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత.. పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు



- రేవంత్-అదానీ ఫొటో ఉన్న టీషర్టులతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతల యత్నం
- అనుమతించకపోవడంతో అసెంబ్లీ గేటు వద్ద నిరసన
- దాంతో కేటీఆర్, హరీశ్‌రావులతో పాటు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి


- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్న రేవంత్
- 4 కోట్ల ప్రజల భావోద్వేగం తెలంగాణ తల్లి అని వ్యాఖ్య
- చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని వెల్లడి





హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. వాటిపైనే కొనసాగనున్న చర్చ..



హైదరాబాద్ : 9 నుండి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభకానున్నాయి. ఉదయం 10.30 గంటలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారు. ఏడు చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నట్లు తెల ్పస్తుంది. ఈ సమావేశాల్లో రెండు కొత్త బిల్లులను సర్కార్ ప్రవేశపెట్టనుంది. పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్) బిల్లును ప్రవేశపెట్టనుంది.

## జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు.. బీజేపీ సంచలన ఆరోపణలు



- కశ్మీర్‌ను ప్రత్యేక దేశంగా పరిగణించే ఫౌండేషన్‌తో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణలు
- భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయంగా అభివర్ణన
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

# కేసీఆర్ సభకు నమస్కారమేనా ?

## కేసీఆర్ వస్తారా రారా అన్నది కూడా ఆసక్తికరమైన చర్చ

- అసెంబ్లీకి కేసీఆర్ రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా కోరుకుంటున్నారు
- శీతాకాలం సమావేశాలుగా వీటిని నిర్వహిస్తున్నారు
- కేసీఆర్ సభ కంటే జనాల్లోకి వెళ్లడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు
- కేసీఆర్ ఏడాది కాంగ్రెస్ పాలన మీద విమర్శలు సంధించారు
- కేసీఆర్ ఈసారి కూడా సభకు నమస్కారం పెట్టేసే అవకాశాలే అధికంగా ఉన్నాయి



హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. శీతాకాలం సమావేశాలుగా వీటిని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలలో కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు అనేక అంశాలు చర్చించాలని నిర్ణయించారు. అయితే ఈసారి సమావేశాలకు కేసీఆర్ వస్తారా రారా అన్నది కూడా ఆసక్తికరమైన చర్చగా ఉంది. అసెంబ్లీకి కేసీఆర్ రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా కోరుకుంటున్నారు.

## ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది: జగన్



- రాష్ట్రంలో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు
- తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన వైసీపీ అధినేత జగన్
- పేరెంట్-టీచర్ సమావేశాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని వెల్లడి
- కూటమి ప్రభుత్వం పేరుమార్చి ప్రచారం చేసుకుంటోందని ఆగ్రహం
- సిగ్గనిపించడం లేదా? అంటూ ఫైర్

ఏపీలో కూటమి ప్రభుత్వం నిన్న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహించడంపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

## తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు: రేవంత్ రెడ్డిపై కవిత ఆగ్రహం



- తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందన్న కవిత
- బతుకమ్మను మాయం చేయడం విడ్డూరమన్న కవిత
- తెలంగాణ తల్లికి నివాళు లర్పించే అర్హత సీఎంకు లేదని వ్యాఖ్య

## అంబటి సత్తెనపల్లిలో ఆయన్ని దించుతున్న జగన్ ?



- భారీ ఓటమిని చూసిన సత్తెనపల్లి అసెంబ్లీ సీటులోకి కొత్త ఇంచార్జిని జగన్ నియమిస్తున్నారు
- అంబటికి 2014 నుంచి మూడు సార్లు ఇదే నియోజకవర్గంలో జగన్ టికెట్ ఇచ్చారు
- బలమైన రెడ్డి సామాజిక వర్గానికి ఈసారి టికెట్ ఇవ్వాలని జగన్ ఆలోచిస్తున్నారు

# ఏపీలో పదవీ బాధితులకు భరోసా దక్కేనా ..!

- వైసీపీ నుంచి వచ్చిన వారికి కాదనలేని పరిస్థితి కూడా నెలకొంది
- చంద్రబాబు పదవుల విషయంలో ఎవరికి ఏది ఇవ్వాలనే విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు
- ఈ ఏడాది ఎన్నికల్లో టికెట్లు వదులుకుని పార్టీకి సహకరించిన వారు కూడా ఉన్నారు
- వర్ల, దేవినేని ఉమా సహా.. అనేక మంది పార్టీ సీనియర్లు పదవులు వదులుకున్నారు




అమరావతి : నామినేటెడ్ పదవులు ఆశించిన వారు వందల్లో ఉన్నారు. ఇక, తాజాగా భర్తీ అయ్యే రాజ్యసభ సీట్లకు పోటీ పడిన వారు కూడా ఉన్నారు. అయితే.. వాసి తక్కువగా ఉండడం.. రాసి ఎక్కువగా ఉండడంతో ఈ పదవుల విషయంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుకు ఇబ్బందులు తప్పడం లేదు.

శుభోదయం
మంగళవారం - 10 - డిసెంబర్ - 2024

# ఢిల్లీలో 40కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు..
# విద్యార్థులను వెనక్కి పంపిన యాజమాన్యాలు

న్యూఢిల్లీ : ఢిల్లీలోని 40కి పైగా పాఠశాలలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. ఆర్‌కే పురంలోని డీపీఎస్, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూళ్లకు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు వచ్చింది. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వచ్చినట్లు సమాచారం. దాంతో ఆ పాఠశాలల సిబ్బంది విద్యార్థులను ఇంటికి పంపించి పోలీసులకు సమాచారం అందించారు. ఎన్‌డీటీవీ కథనం ప్రకారం.. ఆదివారం రాత్రి 11.38 గంటల సమయంలో స్కూళ్లకు ఈ ఈమెయిల్ వచ్చింది. బాంబు చాలా చిన్నవని, వాటిని రహస్య ప్రదేశాల్లో పెట్టినట్టు ఆగంతకులు పేర్కొన్నారు. బాంబులు పేలకుండా నిర్వీర్యం చేయాలంటే 30వేల డాలర్లు డిమాండ్ చేసినట్లు ఆ ఈమెయిల్‌లో ఉందట. ఢిల్లీ అగ్నిమాపక శాఖకు ఉదయం 6:15 గంటలకు జీడీ గోయెంకా స్కూల్ నుంచి మొదటి కాల్ వెళ్లింది. ఆ తర్వాత 7:06 గంటలకు డీపీఎస్ స్కూల్ నుంచి మరొక కాల్ వచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. దాంతో అగ్నిమాపక అధికారులు, డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ బృందాలు, స్థానిక పోలీసులు పాఠశాలలకు చేరుకుని సోదాలు నిర్వహించారు. ఇప్పటి వరకు అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇదిలాఉంటే.. అక్టోబర్‌లో రోహిణి ప్రశాంత్ విహార్‌లోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) పాఠశాల వెలుపల పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి పాఠశాల గోడతో పాటు సమీపంలోని దుకాణాలు, వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాతి రోజు కూడా ఉదయం 11 గంటలకు అన్ని సీఆర్‌పీఎఫ్ పాఠశాలల్లో బాంబు పేలుడు జరుగుతుందని ఆయా పాఠశాలలకు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. దాంతో వెంటనే విచారణ ప్రారంభించిన పోలీసులు ఆ బెదిరింపు బూటకమని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# జైలు కాదది మానవ వధశాల..
# సిరియాలోని సేద్నయా జైలులో దారుణాలు..

న్యూఢిల్లీ : సిరియా పాలకులు ఏళ్ల తరబడి సాగించిన దమనకాండ, తమ పాలనను వ్యతిరేకించిన వారిని జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేసిన ఉదంతాలు వందలు, వేలాదిగా బయటపడుతున్నాయి. తిరుగుబాటుదారులు సిరియాను తమ నియంత్రణలోకి తీసుకున్న తర్వాత మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ తో పాటు ఆయన తండ్రి పాలనలో జరిగిన ఆకృత్యాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా సిరియాలోని వివిధ జైళ్లలో మగ్గుతున్న ఖైదీలను తిరుగుబాటుదారులు విడుదల చేశారు. సేద్నయా జైలులో కేవలం ఒక్క ఫ్లోర్ లోనే ఏకంగా 30 వేల మంది ఖైదీలను ఉంచారన్న కఠోర వాస్తవం వారు బయటకు వచ్చాకే తెలిసింది. సేద్నయా జైలు కాదని మానవ వధశాల అని బాధితులు చెబుతున్నారు. ఈ జైలులో జరిగిన దారుణాల గురించి తెలిస్తే ఒళ్లు గగుర్పాటుకు లోనవుతుందని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ గతంలోనూ పలు సందర్భాలలో వెల్లడించింది.

సేద్నయా జైలు..:-

ప్రభుత్వంపైనా, అధ్యక్షుడికి వ్యతిరేకంగానూ ఆందోళనలు చేసే వారిని ఈ జైలులో పెట్టేవారు. ఇందులో మూడు బ్లాకులు ఉన్నాయి. రెడ్ బిల్డింగ్, వైట్ బిల్డింగ్ ఇందులో కీలకమైనవి. ఆందోళనకారులను రెడ్ బిల్డింగ్ లో ఉంచేవారు. వైట్ బిల్డింగ్ లో ఇతర ఖైదీలను ఉంచడంతో పాటు ఖైదీలకు ఉరి శిక్ష అమలు చేసే చోటు ఇందులోనే ఉంది. సిరియా వ్యాప్తంగా గత పదేళ్లలో లక్ష మంది ఖైదీలను ఉరితీయగా కేవలం ఒక్క సేద్నయా జైలులోనే 30 వేల మందిని ఉరితీసినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. ఇంకా దారుణమైన విషయం ఏంటంటే.. ఉరి తీశాక ఖైదీ మృతదేహాన్ని పాతిపెట్టడమో, ఖననం చేయడమో చేయకుండా ఓ ప్రత్యేకమైన యంత్రంలో పెట్టి అణచేవారట. ఈ యంత్రం మృతదేహాన్ని పూర్తిగా అణగిపోయి పేపర్ లా మార్చేదని తిరుగుబాటుదారులు చెబుతున్నారు. తాజాగా సేద్నయా జైలు తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లిన తిరుగుబాటుదారులు అందులో జరిగిన ఆకృత్యాలకు సంబంధించిన సాక్ష్యాలను వీడియో తీసి ప్రపంచానికి వెల్లడించారు. ఖైదీలను చిత్రహింసలు చేయడానికి రెడ్ బిల్డింగ్ అండర్ గ్రౌండ్ లో ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని వివరించారు. ఖైదీలకు మరణశిక్ష అమలుచేసే విధానం కూడా దారుణంగా ఉండేదని ఖైదీలు వెల్లడించారు. ఉరి తీసే రోజు మధ్యాహ్నం పూట ఖైదీలను వేరే జైలుకు మారుస్తున్నామని చెప్పి తీసుకెళ్లేవారట. కళ్లకు గంతలు కట్టి వారిని అదే బిల్డింగ్ లోని అండర్ గ్రౌండ్ కు తీసుకెళ్లవారని, అక్కడ గంటల తరబడి చిత్రహింసలకు గురిచేసి ఆపై వైట్ బిల్డింగ్ లోకి తీసుకెళ్లి ఉరి తీసేవారని చెప్పారు. జంతువులను వధించేందుకు వధశాలలు ఉన్నట్లే సిరియాలోని సేద్నయా జైలు మానవ వధశాల అని తిరుగుబాటుదారులు చెబుతున్నారు.


# మహా కుంభమేళాకు 13వేల రైళ్లను
# నడిపించనున్నరైల్వే.. కలర్ కోడింగ్ విధానం అమలు..!

మొదటి పేజి తరువాయి

కుంభమేళా సందర్భంగా కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో ఆయన మాట్లాడారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా కోసం నాలుగు రింగ్ రైల్ సర్కిల్స్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. వీటిలో వారణాసి-ప్రయాగ్‌రాజ్, ప్రయాగ్‌రాజ్-అయోధ్య, అయోధ్య-కాశీ, ప్రయాగ్‌రాజ్ సర్కిల్‌ను ఏర్పాటు చేశామన్నారు. దేశంలోని 50 నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైళ్లు నడుస్తాయని తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌కు నేరుగా కనెక్టివిటీ ఉంటుందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చెన్నై, ముంబయి సహా 50 నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు రిజర్వ్ చేయబడిన రైళ్లు నడుస్తాయన్నారు. కుంభమేళాకు ఈ సారి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా స్టేషన్‌లో కలర్ కోడింగ్ ఏర్పాటు చేశారు. ఇదే విధానాన్ని కుంభమేళాలో ఏర్పాటు చేయనున్నారు. కలర్ కోడ్ ద్వారా ప్రయాణికులు నిర్దేశించిన ప్లాట్‌ఫారమ్ చేరుకుంటారు. ప్రయాణికుల షెల్టర్లు నాలుగు వేర్వేరు రంగుల్లో ఉంటాయి. ఓ ప్రయాణికుడు లక్నోకు వెళ్లాల్సి వస్తే.. అతను నీలం రంగు షెల్టర్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. ప్రయాణీకుల టికెట్ సైతం నీలిరంగులోనే ఉంటుంది. షెల్టర్ నుంచి ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లే మార్గంలో బ్లూ కలర్ ఇండికేటర్స్‌ని అమరుస్తారు. సంగం సిటీలో మొత్తం 23 ప్యాసింజర్ షెల్టర్స్‌ను నిర్మించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అన్ని స్టేషన్లలోని షెల్టర్, వెయిటింగ్ రూమ్‌ల వద్ద, రైల్వే ఉద్యోగులు మొబైల్ టికెటింగ్ మెషీన్ల ద్వారా ప్రయాణీకులకు టికెట్లు అందిస్తారన్నారు. మొబైల్ యాప్ ద్వారా సాధారణ టికెట్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. 554 అన్‌రిజర్వ్‌డ్ టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇక 18వేల మంది ఆర్పీఎఫ్, జీఆర్పీ జవాన్లను మోహరించనున్నారు. అదే సమయంలో దేశం నలుమూలల నుంచి వివిధ జోన్లకు చెందిన 13వేల మంది రైల్వే అధికారులు, ఉద్యోగులను ప్రయాగ్‌రాజ్‌కు రప్పిస్తున్నారు. హిందీ, ఇంగ్లిష్‌తో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు పంజాబీ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ తదితర భాషల్లో మాట్లాడగలిగే ఉద్యోగులను మోహరించనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే యంత్రాంగం తెలుగు, తమిళం, కన్నడ, ఒరియా, మలయాళం, మరాఠీలతో సహా 12 ప్రాంతీయ భాషల పాకెట్ బుక్‌లెట్‌ను సిద్ధం చేసింది. గౌహతి, రంగపర నార్త్, ముంబయి సీఎస్‌టీ, నాగ్‌పూర్, పూణే, సికింద్రాబాద్, గుంటూరు, నాందేడ్, విశాఖపట్నం, భువనేశ్వర్, పూరి, సంబల్‌పూర్, కన్యాకుమారి, తిరువనంతపురం నార్త్, చెన్నై సెంట్రల్, హౌరా, వాపి, అహ్మదాబాద్, రాజ్‌కోట్, వడోదర, వల్సాద్, భావ్‌నగర్, జయనగర్, దర్భంగా, ముజఫర్‌పూర్, ధన్‌బాద్, పాట్నా, గయా, రక్సాల్, సహర్సా, బెలగావి, మైసూర్, ఉదయపూర్ సిటీ, బార్మర్, టాటానగర్, రాంచీ తదితర నగరాల నుంచి రైళ్లు ప్రయాగ్‌రాజ్ వరకు నడువనున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ నెల 13న రూ.7వేలకోట్ల విలువైన పనులకు ప్రయాగ్‌రాజ్‌లో ప్రధాని ప్రారంభించనున్నారు. పీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..
# వాటిపైనే కొనసాగనున్న చర్చ..

మొదటి పేజి తరువాయి



స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురి సంతానం ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పించబోయో బిల్లును కూడా సర్కార్ ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగుల జీతాలు, పింఛన్ల చెల్లింపు, అనర్హతల తొలగింపు( ఆర్డినెన్స్) 2024 తో పాటు పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్స్ 2024,%+నవీజ% సవరణ ఆర్డినెన్స్ 2024 లను సభలో టేబుల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంచనున్నారు 2022- 2023 సంవత్సరానికి గాను తెలంగాణ విద్యుత్, ఆర్థిక సంస్థ వార్షిక నివేదిక 2013ను సభలో టేబుల్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉంచనున్నారు. అనంతరం సభను వాయిదా వేస్తారు. మధ్యాహ్నం బీఏసీ సమావేశం,సెషన్‌ను ఎన్ని రోజులు నిర్వహించాలనే బీఏసీలో క్లారిటి ఇస్తారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలు, సభలో చర్చ జరుగుతుంది. పలు ప్రజా ప్రయోజక బిల్లులు సభలో ఆమోదించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే సభలో అధికార ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చించ జరగుతుందని చేప్పడంతో ఎలాంటి సందేహం లేదు. డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను మంత్రులు , అధికారులు ఆదివారం పర్యవేక్షించారు. ఈరోజు సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరణ చేయనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది పాల్గొంటారని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఆవిష్కరణ సందర్భంగా పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నందున తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మీడియా గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల వేదికకు సంబంధించిన ఏర్పాట్లను కూడా ఆమె పర్యవేక్షించారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు, ప్రజాప్రతినిధులకు, వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఇటీవల తెలంగాణ తల్లి విగ్రహం నమూనా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణ తల్లి విగ్రహంలో ఆకుపచ్చని చీర ఎడమ చేతిలో మొక్క జొన్న.. వరి కంకీ..మొక్క జొన్న కంకి .. సజ్జ కంకీ.. బంగారు రంగు అంచు పోరాట స్ఫూర్తిని తెలిపేలా.. పిడికిళ్లు అందులో కనిపిస్తుంది.

# ఏపీలో పదవీ బాధితులకు భరోసా దక్కేనా ..!

మొదటి పేజి తరువాయి



ఆశించిన అందరికీ పదవులు ఇచ్చే పరిస్థితి లేదు. అయితే.. ఇదే క్రమంలో వైసీపీ నుంచి వచ్చిన వారికి కాదనలేని పరిస్థితి కూడా నెలకొంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు పదవుల విషయంలో ఎవరికి ఏది ఇవ్వాలనే విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు. ఇటీవల నామినేటెడ్ పదవుల జాబితాలు రెండువిడుదల చేసినా.. వాటిని కూడా చాలా రహస్యంగా రాత్రికి రాత్రి విడుదల చేసి.. నాయకులను కంట్రోల్ చేశారు. కానీ, కీలకమైన పదవులు ఇంకా ఉన్నాయి. వీటిని ఆశిస్తున్నవారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. పైగా ఈ ఏడాది ఎన్నికల్లో టికెట్లు వదులుకుని పార్టీకి సహకరించిన వారు కూడా ఉన్నారు. వర్మ, దేవినేని ఉమా సహా.. అనేక మంది పార్టీ సీనియర్లు పదవులు వదలుకున్నారు. దీంతో వీరంతా పదవుల కోసం వేచి ఉన్నారు. కానీ, ఇప్పటి వరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో వీరికి అవకాశం రాలేదు. ఇక, ఇప్పుడు కళ్లముందు కనిపిస్తున్న మూడు రాజ్యసభ సీట్ల విషయంలోనూ ఇదే తంతు నడుస్తోంది. దీంతో పదవులు మారింది. నాయకులు తల్లడిల్లుతున్నారు. టికెట్లు త్యాగం చేసినా..తమకు భరోసా దక్కలేదన్న ఆవేదన వారిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వారు రెబల్‌గా మారే అవకాశం లేకపోయినా.. పార్టీకి దూరంగా ఉంటారన్న అంచనాలు మాత్రం వస్తున్నాయి. ఒకవైపు.. వచ్చే ఏడాది లేదా.. ఆ పై ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. మరోవైపు.. జమిలి వస్తే.. దానిని కూడా ఎదుర్కొనాల్సి ఉంటుంది. అప్పుడు ఈ నాయకుల అవసరం పార్టీకి ఉంటుంది. దీనిని గమనిస్తున్న చంద్రబాబు వారికి చెప్పలేక.. పదవులు సర్దుబాటు చేయలేక సతమతం అవుతున్నారన్నదిపరిశీలకులు చెబుతున్న మాట. దీంతో కోల్పోయిన వారికి భరోసా దక్కడం కూడా కష్టంగా

# తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత..
# పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. సీఎం రేవంత్-అదానీ ఫొటో ముద్రించిన టీషర్టులతో అసెంబ్లీలోకి అనుమతించకపోవడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు వద్ద నిరసనకు దిగారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్ర సర్కార్ తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్ అయ్యారు. రేవంత్-అదానీ బొమ్మ ఉన్న టీషర్టులతోనే అసెంబ్లీలోకి వెళ్తామని తేల్చి చెప్పారు. దాంతో కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌కే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు అదానీ ఫొటో ఉన్న టీషర్టులు ధరించి వెళ్లారని అన్నారు. లగచర్ల ప్రజల తరఫున నిరసన తెలిపేందుకు సభకు వెళ్తున్నామన్న కేటీఆర్.. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. నడిరోడ్డుపై ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ కడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అదానీకి కాంగ్రెస్ నేతలు దాసోహం అంటున్నారని ఆరోపించారు. మరోవైపు హరీశ్‌రావు కూడా ప్రభుత్వ తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ ఫొటో ఉన్న టీషర్టులు వేసుకుని ఢిల్లీలో రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేతలు పార్లమెంట్‌కు వెళ్లారు. వారు వెళ్తే పర్వాలేదు. రాష్ట్రంలో మేము నిరసన తెలుపుతూ టీషర్టులు ధరిస్తే వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడం లేదన్నారు. రాహుల్‌గాంధీకి ఒక నీతి.. రేవంత్ రెడ్డికి మరో నీతి ఉంటుందా అని హరీశ్‌రావు నిలదీశారు. సభలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని ఈ సందర్భంగా హరీశ్‌రావు ఆరోపించారు. కొత్త విగ్రహంలో బతుకమ్మను తొలగించడం అనేది తెలంగాణ మహిళలను కించపరచడమేనని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇది అవమానంగా ఆయన పేర్కొన్నారు.

# జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి
# సంబంధాలు.. బీజేపీ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది. ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమొక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్‌ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, ఇది గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు
# : రేవంత్ రెడ్డిపై కవిత ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ దుశ్చర్యతో తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను మాయం చేయడం విడ్డూరమన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం బతుకమ్మను మాయం చేయడం ద్వారా తెలంగాణ ప్రత్యేకత లేకుండా చేశారన్నారు. తెలంగాణ తల్లికి నివాళులర్పించే అర్హత ముఖ్యమంత్రికి లేదన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు

ఈరోజు జరుగుతోంది తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కాదని... కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహావిష్కరణ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ తల్లి మన అస్తిత్వం చాటేలా ఉండాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం అలా లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరాలిగా రూపొందించారని, అలా ఉండాలని ఎవరూ కోరుకోరన్నారు.శిల్పశాస్త్రం ప్రకారం ఉండాల్సిన లక్షణాలన్నీ కేసీఆర్ హయాంలో రూపొందించిన విగ్రహంలోనే ఉన్నాయన్నారు. బీదరికం ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలా? కోహినూర్ వజ్రం లభించిన ఈ నేలలో తెలంగాణ తల్లికి విగ్రహం ఉండకూడదా? అని ప్రశ్నించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ పాడిన ఈ నేల తల్లి మెడలో రత్నాలు ఉండవద్దా? అని ప్రశ్నించారు. కేసీఆర్ మీద అక్కసుతో విగ్రహాన్ని మార్చి, బతుకమ్మ లేకుండా తెలంగాణ మహిళా లోకాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ం

# అంబటి సత్తెనపల్లిలో
# ఆయన్ని దించుతున్న జగన్ ?



అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ వీర విధేయుడు పార్టీలో సీనియర్ అయిన మాజీ మంత్రి అంబటి రాంబాబుకు షాక్ ఇస్తున్నారా అంటే అవును అనే పరిణామాలు చెబు తున్నారు. ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేసి భారీ ఓటమిని చూసిన సత్తెనపల్లి అసెంబ్లీ సీటులోకి కొత్త ఇంచార్జిని జగన్ నియమిస్తున్నారు అని ప్రచారం విస్తృతంగా సాగుతోంది. అంబటి రాంబాబుకు దీంతో సీటు పోయినట్లే అని అంటున్నారు. నిజానికి చూస్తే అంబటికి 2014 నుంచి మూడు సార్లు ఇదే నియోజకవర్గంలో జగన్ టికెట్ ఇచ్చారు. ఆయన రెండు సార్లు ఓడారు. 2019లో గెలిచి మంత్రిగా కూడా జగన్ కేబినెట్ లో పనిచేశారు. ఆయనను జగన్ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా కూడా వైసీపీ తరఫున నియమించారు. ఆ బాధ్యతల బరువుకు సత్తెనపల్లి తోడు ఎందుకు అనుకున్నారో ఏమో తెలియదు కానీ సత్తెనపల్లిని ఒక కీలక నేత చేతుల్లో పెట్టబోతున్నారు అని అంటున్నారు. ఆ కీలక నేత ఎవరో కాదు మంగళగిరి నుంచి రెండు సార్లు గెలిచి 2024లో టికెట్ దక్కించుకోలేకపోయిన జగన్ సన్నిహితుడు అయిన ఆళ్ల రామకృష్ణారెడ్డి అని అంటున్నారు. ఈ నియోజకవర్గంలో కాపులు రెడ్లు రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తున్నారు. దాంతో బలమైన రెడ్డి సామాజిక వర్గానికి ఈసారి టికెట్ ఇవ్వాలని జగన్ ఆలోచిస్తున్నారు. దాంతో ఆళ్ళను తెచ్చి ఇంచార్జి చేస్తారు అని అంటున్నారు. దీని మీద జగన్ అందరి ఆలోచనలు అభిప్రాయాలను తీసుకునే ఈ విధంగా చేస్తున్నారు అని అంటున్నారు. ఇక చూస్తే సత్తెనపల్లిలో టీడీపీ తరఫున మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గెలిచి ఉన్నారు. ఆయన కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో వైసీపీ కూడా అంబటిని మార్చినా కాపులకే ఇక్కడ ఇంచార్జిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో రెడ్లు కూడా ఇక్కడ నుంచి గతంలో పలు మార్లు గెలిచారు. అందువల్ల వారు ఈ సీటు తమకే కేటాయించాలని కోరుతున్నారు. ఇక సత్తెనపల్లి మీద మొదటి నుంచి మోజు ఉన్న ఆళ్ళను అక్కడ పెట్టడం ద్వారా బలమైన రెడ్ల మద్దతుతో వచ్చే ఎన్నికల్లో గెలుపు బాట పట్టవచ్చు అన్నది జగన్ ఆలోచంగా చెబుతున్నారు. మొత్తానికి చూస్తే అంబటి సీట్లో ఆళ్లకు చాన్స్ అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది.

# ఈ స్టంట్స్ చూస్తుంటే
# ఆశ్చర్యంగా ఉంది: జగన్

మొదటి పేజి తరువాయి

ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరగడం సాధారణమైన విషయం అని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ సమావేశాల పేరు మార్చి ఆ మీటింగ్స్ ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా ప్రచారం చేసుకుంటోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని జగన్ తెలిపారు.వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంతో కష్టపడి తీర్చిదిద్దామని... కానీ ఆ స్కూళ్లను, విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాశారని, వారిని మోసం చేయడమే కాకుండా, రొటీన్ గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై వారితో పబ్లిసిటీ చేయించుకుంటున్నారని జగన్ విమర్శించారు. ఈ ప్రపంచంలో చంద్రబాబు మాత్రమే ఇలాంటి మోసాలు చేయగలరని, ఇంతటి నటనా కౌశలం చంద్రబాబుకే సొంతం అని ఎద్దేవా చేశారు. "విద్యార్థులు-టీచర్లు-తల్లిదండ్రులతో సమావేశాలు కొత్త కాదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో అమలు చేసిన ప్రతి విప్లవాత్మక మార్పులో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకున్నాం. కానీ, ఈ సమావేశాలకు కొత్త పేర్లు పెట్టి తామేదో కొత్తగా చేస్తున్నామని చంద్రబాబు, ఇతర నేతలు భ్రమలు కల్పిస్తున్నారు. అంతేకాదు... పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతల నుంచి చందాలు, వస్తు సామగ్రిని తీసుకోవాలని ఏకంగా సర్క్యులర్ పంపడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. మేం అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని ఆపేశారు. నిన్నటి పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దీని గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యారంగాన్ని దిగజార్చారు. కావాలనే సమస్యలు సృష్టించి, ఉద్దేశపూర్వకంగా పిల్లలు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లేలా చేస్తున్నారు. తద్వారా వారి తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నారు. ఇప్పుడే అదే పిల్లల ముందుకు, తల్లిదండ్రుల ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడంలేదా?" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఓ భారీ ట్వీట్ చేశారు.

# కేసీఆర్ సభకు నమస్కారమేనా ?

మొదటి పేజి తరువాయి

అంతే కాదు ప్రతిపక్ష సీటు ఖాళీగా ఉండడం మంచిది కాదు అని ఆయన అంటున్నారు. కేసీఆర్ తన అనుభవంతో కూడిన సలహా సూచనలను ఇవ్వాలని ఆయన అంటున్నారు. అలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు కానీ బీఆర్ ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ వచ్చే అవకాశాలు అయితే ఈసారి కూడా ఉండకపోవచ్చు అని అంటున్నారు. కేసీఆర్ సభ కంటే జనాల్లోకి వెళ్ళడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన కొత్త ఏడాది జనవరి తరువాత జనంలోకి వెళ్తారు అని అంటున్నారు అందుకే ఆయన తన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు సభలో ఎలా వ్యవహరించాలి అన్న దాని మీద దిశా నిర్దేశం చేశారు. ఇక సోమవారం నుంచి మొదలవుతున్న తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలకు సంబంధించి బీఆర్ ఎస్ అజెండా ఎలా ఉండబోతోంది అన్నది కేసీఆర్ గజ్వేల్ జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఏడాది కాంగ్రెస్ పాలన మీద విమర్శలు సంధించారు అని అంటున్నారు. ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన అన్ని విధాలుగానూ విఫలం అయింది అని ఆయన అంటున్నారు అందుకే ప్రతీ అంశాన్ని వదిలిపెట్టకుండా సభలో నిలదీయాలని తన పార్టీ ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారని తెలుస్తోంది. అంతే కాదు విద్యారంగంలో ప్రభుత్వ వైఫల్యాలను సభలో ప్రస్తావించాలని కోరారు. అలాగే, గురుకుల పాఠశాలల్ల నెలకొన్న పరిస్థితులను సైతం ఎండగట్టాలని అన్నారు. ఇక హాట్ హాట్ చర్చలో ఉన్న మూసీ సుందరీకరణ, హైడ్రా అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ కోరారని అంటున్నారు. దీంతో కేసీఆర్ ఈసారి కూడా సభకు నమస్కారం పెట్టేసే అవకాశాలే అధికంగా ఉన్నాయని అంటున్నారు. ఏపీలో ఇటీవలనే బడ్జెట్ సెషన్ ముగిసింది. దానికి విపక్ష నేత జగన్ హాజరు కాలేదు. తన పార్టీ వారిని కూడా పంపించలేదు. ఇక తెలంగాణాలో ఇపుడు అసెంబ్లీ అంటే అందరి ఫోకస్ కేసీఆర్ మీద పడుతోంది. కానీ ఆయన కూడా హాజరు అయ్యే చాన్సెస్ తక్కువ అంటున్నారు. మొత్తానికి విపక్ష నేతలు లేకుండానే రెండు చోట్లా అసెంబ్లీ సమావేశాలు జరుగడం ఒక అనావాయితీగా మారుతోందన్న మాట.

# చరిత్ర ఉన్నంత వరకు
# తెలంగాణ తల్లి నిలిచిపోవాలి

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల భావోద్వేగం అని రేవంత్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. ప్రశాంత వదనంతో, సంప్రదాయ కట్టుబొట్టుతో విగ్రహాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గుండుపూసలు, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో విగ్రహాన్ని తయారు చేశామని చెప్పారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు తల్లి చేతిలో కనిపించేలా చేశామని చెప్పారు. పీఠంలోని నీలి రంగు... గోదావరి, కృష్ణమ్మల గుర్తులని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

# ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా
# ఆర్.కృష్ణయ్యను ప్రకటించిన బీజేపీ

**ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు**

**పార్టీలో చేరిన ఆర్.కృష్ణయ్యకు సముచిత గౌరవం ఇచ్చిన బీజేపీ**

**ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి రాజీనామా చేసిన కృష్ణయ్య**



వైసీపీని వీడి బీజేపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ఆ పార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చింది. ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కృష్ణయ్యను బీజేపీ ప్రకటించింది. గతంలో ఆయన వైసీపీ తరఫున రాజ్యసభకు వెళ్లారు. ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. మరోవైపు హర్యానా నుంచి రేఖాశర్మను, ఒడిశా నుంచి సుజిత్ కుమార్ ను రాజ్యసభ అభ్యర్థులుగా బీజేపీ నాయకత్వం ఎంపిక చేసింది. వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వాలకు ఆర్ కృష్ణయ్యతో పాటు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు కూడా రాజీనామా చేయడం తెలిసిందే. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నగరిగారి ప్రీతమ్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) : దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దళిత జర్నలిస్ట్ లతో కలిసి కేక్ కట్



చేసిన, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గౌరవ నగరిగారి ప్రీతమ్ అన్న. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, డి జె ఎఫ్ జర్నలిస్టులు మధు, జగదీశ్వర్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జయంతి వేడుకలు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అదినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఘనంగా జన్మదిన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య,గరిసే రవి, బత్తిని లింగయ్య, పబ్బు ఉపేందర్ బోస్, పల్సాం సతీష్,కాసుల వెంకన్న,పబ్బు సురేందర్, చెరుకు శివయ్య బత్తిని నగేష్, దండ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సినీ సంగీత విభావరి కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగ బత్తిని రవి



ఖమ్మం జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : వేల్పుల మురళి: భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘంటసాల 102వ శతజయంతి సందర్భంగా స్వర సుధ మ్యూజిక్ యూనిట్ వారు నిర్వహించిన ఓహో మేఘమాల సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగ బత్తిని రవి ని ఘనంగా స్వర సుధ ముఖ్య సలహాదారులు డాక్టర్ శ్రీమతి వనం కృష్ణవేణి , సంస్థ అధ్యక్షులు కొమర్రాజు మాధవరావు , గౌర వాధ్యక్షులు పారుపల్లి సురేష్ , కార్యక్రమ వ్యాఖ్యాత జి రవీందర్ , ఉపాధ్యక్షులు వి.వి రెడ్డి , బిజెపి కుమార్ , కె.వి రమణ , పిన్నెల్లి యాదగిరి లు శాలవతో సత్కరించి సన్మానించారు . ఈ సందర్భంగా వనం కృష్ణవేణి మాట్లాడుతూ కళారాధన కలిగి , కళలకు చేయూతనిస్తు , కళాకారులను ఆదరిస్తు , కళా సంస్థలకు వెన్నుదన్నుగా ఉన్న గౌరవనీయులు డాక్టర్ నాగబత్తిని రవి ని సన్మానించుకోవడం కళలకు అందించే నిజమైన గౌరవం అని కొనియాడారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల 634 లబ్ధిదారులకు రూం అలాట్మెంట్ చేసిన శుభ సందర్భంగా.....

### రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు,

### రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ చిత్రపటాలకు పాలాభిషేకం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : స్థానిక ప్రధాన చౌరస్తాలో సోమవారం రోజున డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల 634 లబ్ధిదారులు ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ అలాట్మెంట్ అయినా శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కృతజ్ఞతతో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రధాన చౌరస్తాలో బాణాసంచాలు పేల్చి స్వీట్ల పంపిణీ నిర్వహించి సంబరాలు చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎంతో మంది



ఎమ్మెల్యేలు అయినారు కాన్ని ప్రభుత్వాలు వచ్చినా కానీ ఈ ప్రజా పాలన ప్రభుత్వ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 634 మందికి ఇల్లు మెంబర్ ఇచ్చిన అలాట్మెంట్ చేయడం జరిగింది ఎన్నో ఏళ్లుగా కిరాయిలతో కట్టలేక ఉద్యోగాలు లేక పిల్లలు చదువులు మరియు బతకడమే కష్టంగా ఉన్నది మా కష్టం మొత్తం కిరాయికి పోతున్నడంతో చాలా ఇబ్బందులు పడినాము ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నేతృత్వంలో అందరికీ 634 మందికి పక్కా ఇడ్లు పంపిణీ చేయడం జరిగింది మిగిలిన అసంపూర్ణంగా ఉన్న ఇండ్లకు రెండు నెలల్లో పూర్తి చేసి మౌలిక సదుపాయాలకు నిధులు ఇచ్చి గృహప్రవేశం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ జాప్యం... అయోమయంలో కాలేజీల.. యజమాన్యం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. స్టాఫ్ రిపోర్టర్ -కొమ్ము శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు కళాశాలలో విద్యార్థిని. విద్యార్థులకు. ఉత్తమ విద్యను అందించే లక్ష్యంతో 2004 సంవత్సరములో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ. వై,యస్. శేఖర్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలుకు నోసుకోకపోవడంతో అటు కళాశాలల యజమాన్యంతో పాటు. విద్యార్థినీ. విద్యార్థులు. అయోమయంలో పడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టి. పేద. బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు. మెరుగైన ఉన్నత విద్యకు దగ్గర చేశారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం వేలాదిమంది పేద విద్యార్థనీ. విద్యార్థులు. ఒక్క రూపాయి ఫీజు చెల్లించకుండా ఉచితంగా. బీటెక్ డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులలో విద్యను అందుకుంటున్నారు. ప్రైవేటు కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా వారి ఫీజులను ప్రభుత్వ చెల్లించే విధానంతో. నడుస్తున్న ఈ పథకానికి గత మూడు సంవత్సరాల నుండిగ్రహణం పట్టింది. ఈ పథకం ద్వారా ఎంతోమంది. ఎస్సీ. ఎస్ టి .బి సి. మైనార్టీ జీ వర్గాల పేద పిల్లలు డిగ్రీ ఇంజనీరింగ్. ప్రొఫెషనల్ కోర్సులను. పూర్తి చేసిన వేలాదిమంది విద్యార్థిని .విద్యార్థులు పలు రకాల ఉన్నత ఉద్యోగాలు. చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడి కుటుంబాలకు అండగా నిలబడ్డారు. రాష్ట్రాల విభజన జరగకముందు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నంతవరకు ఫీజు రియంబర్స్మెంట్ విధానం సక్రమంగానే కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 సంవత్సరము నుండి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించే విధానములో జాప్యం చేస్తూ. విడతల వారీగా అరాకొర చెల్లిస్తూ. గత మూడు సంవత్సరము నుండి ఆ ఊసే లేకుండా పోయింది. ఉమ్మడి జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఖమ్మం జిల్లా ల్లో 10 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు.20 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పథకం నుంచి ఒక్కో విద్యార్థికి 35 రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ అందాల్సి ఉంది. డిగ్రీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 18 రూపాయల నుంచి 30 వేల రూపాయల వరకు అందాల్సి ఉంది. గత మూడు సంవత్సరాల నుంచి అందాల్సిన. ఫీజు రియంబర్స్మెంట్ కోట్లాది రూపాయల్లో . పెండింగ్ లో ఉన్నాయి. రాజకీయ నాయకుల ప్రమేయంతో ప్రభుత్వం పై ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఖజానా ఖాళీగా అవటంతో రాజకీయ నాయకులు సైతం చేతులెత్తేస్తున్నారు. ఈ నేపథ్యంలో పీకల లోతు కష్టాలలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రైవేటు కళాశాల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుంది. కళాశాలలను నడిపే స్థితిలో లేమని యజమాన్యాలు వాపోతున్నాయి. ఈ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను మంజూరు చేయించి సత్తా ఉన్న రాజకీయ నాయకుడు లేకపోవడంతో కళాశాల యజమాన్యాలు దిక్కు తోసని స్థితిలో. బిక్కుబిక్కు అంటూ స్కాలర్షిప్ కోసం ఎదురుచూస్తున్నాయి . కాలేజీలు నడుపుతున్న పాపానికి నెల నెల సిబ్బందికి జీతాలు ఇస్తూ విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు భోజన వసతులు కల్పించడంలో కాలేజీ యజమాన్యాలు నానా అవస్థలు పడుతున్నాయి. ఈ ఫీజు రియంబర్స్మెంట్ జాప్యం వలన విద్యార్థినీ విద్యార్థులు కూడా మానసికంగా కృంగిపోతున్నారు. కాలేజీలలో ఏదైనా చిన్న సమస్య ఉన్న యజమాన్యాల దృష్టికి తీసుకు వెళ్లలేక సతమతమైపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో గల మారుతి నర్సింగ్ అకాడమీ పరిస్థితి మరీ దయనీయంగాఉందని చెప్పక తప్పదు. ఈ కాలేజీలో కొంతమంది ఎస్సీ ఎస్టీలకు ఉచిత సీట్లు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అట్టివారికి సైతం అందరితో పాటు సమానంగా మెరుగైన విద్య వైద్యం వసతి భోజనాల సౌకర్యాలతో పాటు ఏ లోటు లేకుండా. ఏలోటు రానీయకుండా. చూసుకుంటూ నానా అవస్థలు యజమాన్యం పడుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థిని విద్యార్థులకు వరంగా మారిన ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి కాలేజీ యజమాన్యాలతో పాటు విద్యార్థులకు శాపంగా మారిన ఫీజు రియంబర్ సిమెంట్ విడుదల చేయాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. చదువుకుంటున్న పిల్లలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి. ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కాలేజీల యజమాన్యాలు ప్రభుత్వానికి వేడుకుంటున్నాయి.

# కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి

### రాజ్యలక్ష్మి పెళ్లిరోజును పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ లో కార్యక్రమాలు



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : రామగుండం కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి రాజ్యలక్ష్మి దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకొని అనేక చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు మహంకాళి స్వామి సోదర బృందం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. 29వ డివిజన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అధ్యక్షతన డివిజన్ అధ్యక్షులు శనిగరపు హరీష్ ఆధ్వర్యంలో డివిజన్ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి రాజ్యలక్ష్మి దంపతులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఆహ్వానించారు. అనంతరం అంగన్వాడీ పిల్లల మధ్య మహంకాళి స్వామి, రాజ్యలక్ష్మి దంపతులు కేక్ కటింగ్ చేసి పిల్లలకు పలకలు, బలపాల ప్యాకెట్లు, పిల్లలు కూర్చునేందుకు మ్యాట్స్, కుర్చీలు, పిల్లలకు ఖర్చులకు పాకెట్ మనీ అందజేశారు. ఎన్టీపీసీ సాయి సేవా ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. ప్రభుత్వ కళాశాలలో




సమితిలో మిడిదొడ్డి ప్రవీణ్, వీరబోయిన సాయి గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి పిల్లలకు నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. గాంధీనగర్లోని ఎండిహెచ్డబ్ల్యూఎస్ స్కూల్లో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కుదుదుల శివ ఆధ్వర్యంలో పిల్లలకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ సమక్షంలో పాకెట్ మనీ అందజేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్ సింగ్ ఆధ్వర్యంలో పిల్లలకు మహంకాళి సోదర బృందం సోహెల్ ఆధ్వర్యంలో పిల్లలకు పాకెట్ మనీ, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి రాజ్యలక్ష్మి దంపతులు హాజరై చేతుల మీదుగా పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి, కేక్ కటింగ్ చేసి పిల్లలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహకులు, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు కాంపల్లి సతీష్ మాట్లాడుతూ మహంకాళి స్వామి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం ముందుంటారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తారని, రామగుండం కార్పొరేషన్లో ప్రజా ఉద్యమ నేతగా, గుర్తింపు సాధించి, ప్రజలకు సేవ చేయడంలో ముందుంటూ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారని, వారు ఎల్లప్పుడూ మహంకాళి స్వామి రాజ్యలక్ష్మి దంపతులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉంటూ మరింత ప్రజలకు సేవ చేయాలని, మహంకాళి స్వామి లాంటి నాయకులు ప్రజలకు ఎంతో అవసరమని, మహంకాళి ఎదుగుదలలో వారి సతీమణి రాజ్యలక్ష్మి ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహంకాళి స్వామి సోదర బృందం, అభిమానులు, రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కౌటం సతీష్, దిగ్విజయ్ సింగ్, శనిగరపు తిరుపతి, మిడిదొడ్డి ప్రవీణ్, కుదుదుల శివ, సురేష్, అజయ్ సింగ్, శనిగరపు హరీష్, వీరబోయిన సాయి గౌడ్, రవి, వెంకటేష్, సోహెల్, పద్మ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ గద్దల శశిభూషణ్, అంగన్వాడీ టీచర్ రజిత, అంగన్వాడీ బృందం, ప్రభుత్వ కళాశాల బృందం, ఎండిహెచ్డబ్ల్యూఎస్ స్కూల్ నిర్వహకులు రాజయ్య, సాయి సేవా సమితి నిర్వహకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్ (శుభోదయం న్యూస్) : స్థానిక కోర్టు ఆవరణంలో సోనియా గాంధీ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ లీడర్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మున్సిప్ కోర్టు ముందు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా చేయడం జరిగింది లీగల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్ మరియు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి సోనియా గాంధీ జన్మదిన కేక వారి చేతుల మీదుగా కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను తీర్చిన గొప్ప నాయకురాలు రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగవుతుందని తెలిసి కూడా తెలంగాణకు ఇచ్చిన ఆమె గొప్పతనాన్ని చాటుకున్న గొప్ప నాయకురాలు అని ఆమె ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో రామగుండం కరీంనగర్ వరంగల్ లాగా సిటీల అభివృద్ధి ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వడి శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ ముష్క రవికుమార్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్, పాత అశోక్, దేశెట్టి అంజయ్య, గౌటో నరేష్ ,అరుణ్, జగిరి రాజయ్య, నూనె సత్యనారాయణ, ప్రకాష్, 50 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## : ప్రభుత్వ భూమిలో ఉన్న ఇండ్లకు పట్టాలు ఇప్పించాలి ఆసంపల్లి శివ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షుడు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): మంచిర్యాల జిల్లా లోని మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఉన్న ఇండ్ల కు పట్టాలు ఇప్పించగలరని కోరుతూ మందమర్రి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మందమర్రి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆసంపల్లి శివ కుమార్ మాట్లాడుతూ మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారులోని 322, 323 సర్వే నెంబర్ యందు ఎస్సీ కాలనీ లో ఒక 50 మాదిగ కుటుంబాలు గత 45 సంవత్సరాలుగా ఆ యొక్క భూమిలో ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నారు. ఆ యొక్క ఇండ్లకు సంబంధించి ఎలాంటి ఆధారం లేదు కావున ఆ యొక్క ఇండ్ల ను సర్వే చేపించి ఇండ్ల పట్టాలు ఇప్పించాలని కోరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఏ.అఖిల్ తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొలిపాక సుజాత, నాయకులు దిటి బాలరాజు, గట్ల రమేష్, హాజరై సోనియా గాంధీ జన్మదిన కేకును వారి చేతుల మీద కట్ చేసి జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ..... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణకు దేవత అని కొనియాడారు. తెలంగాణ సాధన



కోసం జరుగుతున్న పోరాటంలో అనేక మంది త్యాగాలు, ప్రాణ త్యాగాలు గమనించి, చలించిపోయి, తెలంగాణ రాష్ట్రం ఇస్తానని ప్రకటించి, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న దేవత అని తెలిపారు. ఆమెకు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా పదవి త్యాగం చేసి ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ కు అవకాశం ఇచ్చి గొప్ప నేత్రి సోనియా గాంధీ అని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాల హామి నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఎండి ముస్తఫా, సుతారి లక్ష్మన్ బాబు, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, రాచకొండా కోటేష్, తాళ్లపెల్లి యుగేందర్, సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కౌటమ్ సతీష్, ఆడెపు రవి, సన్నీ, గడ్డం శేఖర్, పంజా శ్రీనివాస్, బొంతల లచ్చన్న, మీసాల సతీష్, రాజి రెడ్డి, భూషణ్, ఇండ్ల ఓదెలు, కుంట సది, పరుపాక శంకర్, మద్దెల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రాము, తిరుపతి రెడ్డి, బెంద్రెమ్ రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సతీష్, అరిఫ్, రామ స్వామి, అశోక్ లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించిన 20 వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్






రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం 20 వ డివిజన్ రైల్వేస్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో బాగంగా మరో వైపు గదుల సముదాయానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ స్లాబ్ నిర్మాణ పనులను స్థానిక కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ ఏరియా లొ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులలొ బాగంగా ఈ రోజు స్లాబ్ నిర్మాణం చేయడమైదని, ఈ నిర్మాణంతో స్థానిక ప్రజలు హర్షిస్తున్నారని, ఈ నిర్మాణంకు సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ డాక్టర్ బి.అనిల్ కుమార్ ధన్యవాదాలని, ఇంఛార్జ్ కమీషనర్ అరుణశ్రీ గారికి మరియు మున్సిపల్ ఇంజనీర్లకు, అధికారులకు కృతజ్ఞతలని, వీలైనంత త్వరితగతిన నిర్మించాలని, నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్ ని కోరడమైదని అన్నారు.

## టేక్మాల్ లో ఘనంగా తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు



టేక్మాల్, మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్):60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తెలంగాణ దేవత సోనియాగాంధీ అని టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం రోజు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా 78 వ జన్మదినాన్ని పురస్కరించుకొని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో సోనియా గాంధీ ఎంతో త్యాగం చేశారన్నారు.తెలంగాణ ప్రజల బలిదానాలను చూసి చలించిపోయి ఆనాడు పార్టీ నష్టపోతున్న కూడా లెక్కచేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మజర్, ఎన్ఎస్ యు ఐ, మండల అధ్యక్షులు ఆడివయ్య,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సిద్దు టేక్మాల్ పట్టణ అధ్యక్షులు కిషోర్,మండల నాయకులు సర్వని లక్ష్మణ్, సాగర్,కలీల్, రాజు,లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్,సంగమేశ్వర్, శ్రీకాంత్, యువ నాయకులు శేషు గౌడ్,ధనుంజయ్, కృష్ణ,వేణు తదితరులు పాల్గొన్నారు.

# దారపనేని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న లావు, గుర్రం, దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): దారపనేని చెన్న కృష్ణ, (కిష్టయ్య) అంజమ్మల కుమారుడు అజయ్ కృష్ణ, నరసరావుపేట వాస్తవ్యులు యేనుగంటి వెంకటరావు, సీత గార్ల పుత్రిక ప్రగతి ల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి గుంటూరులోని శుభం కళ్యాణ మండపం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు,కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, రాష్ట్ర టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు చిట్టిబాబు, చల్లా కొండయ్య, కొల్లు శ్రీనివాసరావు, దారపనేని జనార్దన్ రావు,ధనియాల గాంధీ, చల్లా అంకయ్య, పచ్చావా వెంగయ్య, తిరి వీధి బాబు,తిరివీధీ రమణయ్య, రామకృష్ణ దారపనేని వారి కుటుంబ సభ్యులు, యేనుగంటి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలి: డీఎస్పీ జగదీష్



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్ ) : ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలని గురజాల డీఎస్పీ బి జగదీష్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రించడంతోపాటు శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగేలా పోలీసులు విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ ఫైల్స్ ,చోరీ కేసుల స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్టేషన్ కి వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు సిబ్బంది గట్టిగా పని చేయాలన్నారు. తనిఖీలో ఆయన వెంట కారంపూడి సిఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ నాగార్జున తదితరులున్నారు.

# మామిడి పంటల భీమా అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



సిద్ధవటం, మండల విలేఖరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్ధవట్టం మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో రబీ సీజన్లో మామిడి పంటకి 2024-25 ఏడాదికి గాను పిఎంఎఫ్బివై ద్వారా బీమా పొందవచ్చునని ఉద్యానవన శాఖ అధికారి జి. జయ భారత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో కలిసి మామిడి పంటలపై నష్టం ఎక్కువగా ఉందని, బీమా చేయించుకుంటే ఆర్థికంగా భరోసా ఉంటుందని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా అనే సంస్థ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సహకారంతో కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం జరిగితే ఆర్థిక నష్టాల నుండి రైతులను ఆదుకునేందుకు ఈ పంటల బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కడప జిల్లాలో మామిడి పంటకు ఈ నెల 15లోగా ప్రీమియం చెల్లించాలని రైతులకు సూచించారు..ఎకరాకు రూ.21000 ప్రీమియం చెల్లిస్తే, పంటనష్టపోతే, రూ.42వేలు వరకు బీమా వర్తిస్తుందన్నారు. బీమా చెల్లించే రైతులు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు, భూమి పాస్బుక్, పంట వేసినట్లు ధ్రువీకరణ పత్రం జిరాక్సులు ఉండాలన్నారు. బీమా పొందుటకు దగ్గరలో ఉన్న బ్యాంకులేదా సిఎస్సి(కామన్ సర్వీస్ సెంటర్), మీసేవ, డెమో కంపెనీ ద్వారా నియమింపబడిన మధ్యవర్తులు,నోవా ఇన్సూరెన్స్ బుకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పి ఎం ఎఫ్ బి వై కం . వెబ్సైట్ లేదా మొబైల్ ద్వారా కూడా బీమా నమోదు చేసుకోవచ్చునని 9సూచించారు. ప్రీమియం చెల్లించి బీమా చేయించుకుంటే ఈ ఏడాది డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది మే 31వరకు పంట బీమా వర్తిస్తుందన్నారు. అధిక వర్షపాతం, గాలిలో తేమశాతం, వాతావరణ వ్యత్యాసం అధిక గాలి వేగం వల్ల సంభవించిన, పరిణామాలను మండల స్థాయిలో,రాష్ట్ర డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వాతావరణ పరికరాల సమయంలో లెక్కించి, ఈ పథకంలో ముందుగా పొందుపరచబడిన పరిణామాలలో సరిపోల్చి వచ్చిన తేడా ఆధారంగా నష్టపరిహారం రైతులకు చెల్లిస్తారన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యానవన శాఖ అధికారి జి. జయ భారత్ రెడ్డి,వ్యవసాయ అధికారి కె.రమేష్ రెడ్డి,ఏ ఎస్ ఓ శివ ప్రసాద్ . ఏఐసీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ సునీల్ ఫోన్ నెంబర్ :-7013783124,కంపెనీ సిబ్బంది శివ -6301528309,విష్ణు-9059392341. వ్యవసాయ సహాయకులు బి. వి. శివకుమార్ ,ప్రేమ్ సందీప్ ,రైతులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్పీ 11వ బెటాలియన్ లో ప్రారంభమైన ఫోర్స్ మీట్





సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్) : ఏపీ ఎస్పీ 11వ బెటాలియన్ లో 17వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 నిర్వహించడం జరిగింది స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీకు వివిధ కంపెనీస్ నుండి మెన్ అండ్ అధికారులు హాజరయ్యారు సోమవారం ఉదయం కార్యక్రమంలో గౌరవ 11 ఇన్చార్జి కమాండెంట్ శిరిడి నాగేశ్వరప్ప గారు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ విద్య సాగర్ నాయుడు జిల్లా ఎస్పీ 17వ స్పోర్ట్స్ మీట్లో హాజరయ్యారు అనంతరం సిబ్బందికి 100 మీటర్లు 800 మీటర్లు పరుగు పందాలను ప్రారంభించారు. 17వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మూడు రోజులు వరకు కొనసాగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమాండెంట్ షిరిడి నాగేశ్వరప్ప అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ కె వెంకటరెడ్డి. సీఎం పిఓపిలస్, సీపీఎం డి ప్రసాద్, నోరు మీటర్లు 800 మీటర్లు క్రికెట్ లాంగ్ జంప్ షాట్ పుట్, వాలీబాల్, క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, పావురాలను పైకి వదిలారు.

# అక్కరాజువారికండ్రికలో ఉద్రిక్తవాతావరణం కబ్జాదారులనుతరిమికొట్టినగ్రామస్తులు



బిట్రగుంట: బోగోల(శుభోదయం న్యూస్):ఎమండలం అక్కరాజువారి కండ్రికలో సోమవారం ఉద్రిక్తవాతావరణంనెలకొంది. సర్వేనంబర్ 935, 936లో సుమారు 66ఎకరాలమెట్టభూమిని ఫేక్ రిజిస్ట్రేషన్ పత్రాలనుచూపించిదున్నుతున్నారనిగ్రామస్తులు కబ్జాదారులట్రాక్టర్లనుఅడ్డుకొని తరిమికొట్టారు. వందలాదిసంవత్సరాలగా ఈనాం భూములుగాఉండి గ్రామస్తులు సాగుచేస్తున్నభూములలో సెంటుభూమికూడారెవెన్యూ రికార్డులలోనమోదుకానప్పుడు, ఇతరజిల్లాలకుచెందినవారికిమాత్రం రిజిస్ట్రేషన్ ఎలావచ్చింద నినిలదీశారు. గ్రామపొలిమేరలో 900 ఎకరాలుఉన్న ఈనాంభూములన ఎకొట్టేసేందుకు ఇదేమండలానికి చెందిన లక్ష్మీరెడ్డిఅనేవ్యక్తి మరికొందరితోకలిసి ప్రణాళికలురచించి ఫేక్ రిజిస్ట్రేషన్ పత్రాలుసృష్టించారన్నారు. ఈవిషయమై అటవీశాఖ అధికారులను ప్రశ్నించగా సదరు భూములన్నీ కోర్టు పెండింగులో ఉన్నాయన్నారు. గ్రామస్తులు మాత్రం కబ్జాదారులకుస్థానిక పోలీసు, రెవెన్యూశాఖల అధికారులపూర్తిసహాయ సహకారాలు ఉన్నాయనిఆరోపిస్తున్నారు. సదరుభూముల



అన్యాక్రాంతంపై జిల్లాకలెక్టర్ తక్షణచర్యలుతీసుకొని ఫేక్ రిజిస్ట్రేషన్ లనురద్దుచేసి గ్రామస్తులకున్యాయంచేయాలని సోమవారం స్పందనకార్యక్రమంలో వినతిపత్రంసమర్పించారు.

## ప్రతిపనిని అడ్డుకున్న అవినీతి మంత్రి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): అయిదేళ్ల అధికారం వెలగబెట్టిన వైకాపా ప్రభుత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రతిపని ని, ప్రతి మంచిని అడ్డుకున్న అవినీతి మంత్రి పేదలకు తీరని అన్యాయం చేశారని వాపోయారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. భూములు కబ్జాలు, డబ్బులు వచ్చే ప్రతిచోట దోపిడీ రాజ్యంతోపేదలకు ఉపయోగపడే పనులన్నీ అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం చిలకలూరిపేట రూరల్ మండలం మురికిపూడి గ్రామంలో ఓయసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి . ఓయాసిస్ సంస్థ నిర్వాహకురాలు జయమ్మ 5ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా వైద్య శిబిరాలు సహా ఎన్నో మంచి సేవాకార్యక్రమాలు చేశారన్నారు. అదేబాటలో ఓయాసిస్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందించాల్సిన విషయమన్నారు. దానిద్వారా అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, 11మంది సభ్యులతో ప్రారంభించి 160 మంది వరకు చేరుకోవడం అభినందించాల్సిన విషయమన్నారు. ఆర్థిక స్థోమత కలిగిన వారి నుంచి విరాళాలు సేకరించి పేదలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అలా ఒక మాజీ ఎమ్మెల్యే స్వచ్ఛంద సేవాసంస్థ పెట్టి ప్రజలకు సేవ చేస్తుంటే సహకరించక పోగా గతంలో ఉన్న అవినీతి మంత్రి సహకరించక పోగా ఆ సంస్థ భూమి కూడా కాజేయాలని చూశార ని అన్నారు. వారి కారణంగానే గత అయిదేళ్లుగా అక్కడ ప్రహరీగోడ కూడా కట్టుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతి మంత్రి అడ్డుకోక పోయి ఉంటే పేదలకు మరెంతో మేలు చేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మధన్ మోహన్, ఓయాసిస్ సభ్యులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖగా సీఎంఆర్ఎఫ్ సాయం: ప్రత్తిపాటి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని తిరిగి అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుదే అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆరోగ్య సమస్యలు, ఖరీదైన వైద్య సేవల అవస రం పడి ఖర్చు పెట్టుకునే స్థోమతలో లేని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స కోసం సీఎం రిలీఫ్ఫండ్కు దరఖాస్తు చేసుకున్న 19 మంది లబ్ధిదారులకు రూ.14.20 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. స్థానికంగా తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారందరికి మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఈ సాయంతో బాధిత కుటుంబాలకు సాంత్వన చేకూరుతుందని పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఇచ్చిన చెక్కులు కూడా చెల్లుతాయో చెల్లవో అన్న దుస్థితి నుంచి అడిగిన వెంటనే ఆపన్నహస్తం అందేలా చర్యలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారాయన. ఈ కార్యక్రమంలో జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు తదితరులున్నారు.

## ప్రజా రవాణాకు, రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించం : సీఐ ప్రభాకర్ రావు



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతున్న వేళ యర్రగొండపాలెం సీఐ %జ౹౹% ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ లు, పోలీసు సిబ్బంది పట్టణంలో ట్రాఫిక్ కు చర్యలు తీసుకున్నారు. ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యాపారుల అక్రమణలను తొలగించారు. ఎవరైనా రోడ్లపై వాహనాలు నిలిపినా, నంబర్ ప్లేట్లు, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణంలో నంబర్ ప్లేట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్లకు ఇరువైపులా షాపుల నిర్వహణదారులు ఆక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దారవీడు, దోర్నాల సబ్ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## అలయన్స్ జీవిత కాల సభ్యుల పెంపు దిశగా కృషిగా చేయాలి బాలచంద్రన్ మరిన్ని క్లబ్స్ స్థాపిస్తాం : డా.చప్పిడి




స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): అలయన్స్ సంస్థ జీవిత కాల సభ్యుల పెంపు దిశగా దక్షిణ భారత దేశం లోని అందరు గవర్నర్స్ కృషి చేయాలని అలయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు అలై బాలచంద్రన్ తెలిపారు. స్థానిక ఫర్న్ రెసిడెన్సీ లో జరిగిన దక్షిణ భారత కౌన్సిల్ సమావేశానికి కౌన్సిల్ చైర్మన్ యస్. రాజేంద్రన్ హాజరు అయ్యారు. విశిష్ట అతిధిగా పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు అలై బి. తిరుపతి రాజు హాజరై మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా అలయన్స్ సేవలు విస్తరించాలని మరిన్ని క్లబ్లే కాదు జిల్లాలు కూడా స్థాపించాలని సంఘ పటిష్టతకు గవర్నర్లు క్లబ్ డ్యూస్, ఇంటర్నేషనల్ డ్యూస్ చెల్లించాలని కోరారు. సమావేశంలో డా. చప్పిడి స్వాగత ఉపన్యాసం చేస్తూ సమావేశానికి హాజరైన అంతర్జాతీయ నాయకులకు, సౌత్ ఇండియా నాయకులకు కృతజ్ఞతా అభినందనలు తెలియచేస్తూ మీ అందరిలో ఒకడిగా సంస్థ అభ్యున్నతకు కృషి చేస్తానని తెలియచేసారు. సమావేశంలో 247 జిల్లా పూర్వ గవర్నర్ అలయన్స్ శిక్షణ సంస్థ చైర్మన్ అలై కల్లాజగరు గారు, సుమతి లకు 4సంవత్సరాలులో 500 జీవితసభ్యులను ఇచ్చినందుకు గాను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమావేశంలో 50 జీవిత కాల సభ్యులను ఇచ్చిన వనం శ్రీనివాస్ రావును అభినందించారు. ఈ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్గా వ్యవహరించిన డా. చప్పిడి వెంకటేశ్వరరావు ను అంతర్జాతీయ అధ్యక్షులు ఘనంగా సత్కరించడం జరిగింది. అలై రాజేంద్రన్ మాట్లాడుతూ 25-26 సంవత్సరానికి గాను కౌన్సిల్ చైర్మనగా అలై సర్వానన్ ను, వైస్ ఛైర్మన్ గా అలై అంజయ్య ను ప్రతిపాదించటం జరిగింది. సమావేశంలో పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు అలై కోడూరు రంగారావు, మొదటి ఉపాధ్యక్షులు అలై డి. బి. జి. శాస్త్రి, అంతర్జాతీయ కోశాధికారి రాజేశ్వరరావు, అంతర్జాతీయ డైరెక్టర్ మాటూరు శిరీష, శరావానన్, అంజయ్య, 106 డిస్ట్రిక్ట్ ఉపగవర్నర్ మునిరెడ్డి, పూర్వ గవర్నర్ వరలక్ష్మి, ఉప గవర్నర్ కె. వి. వి. సత్యనారాయణ, కిరణ్, కృష్ణ ప్రసాద్, సదనాని, శ్రీరాములు, గోవిందరాజులు, శివకుమార్ తదితరులు పాల్గున్నారు.



# గోదావరి మాత అవార్డు అందుకున్న డాక్టర్ చప్పిడి



స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): చారిత్రాత్మక పద్మినిపురం పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో శ్రీ రుద్రరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఆర్ ఎస్ రాజు చంద్రావతి దంపతుల జయంతోత్సవ సభ ఆర్యవైశ్య వర్తక సంఘం భవనం నందు శ్రీ ఆర్ .వి ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా పశ్చిమగోదావరి జిల్లా సహృదయమండలి ప్రధానకార్యదర్శి శ్రీ ఇందుకూరి బాల భాస్కర వెంకట వరప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కళలు సాహిత్య వైద్య మొదలైన రంగాలలో



విశేష ప్రతిభ కనబరిచిన వారిని ప్రేమాభిమానములతో గోదావరి మాత అవార్డు పురస్కారాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని గత 27 సంవత్సరాల నుంచి ఈ అవార్డు ప్రధాన కార్యక్రమాలు ప్రస్తుతం వారి తల్లిదండ్రుల 95వ జయంతి సందర్భంగా ఇవ్వడం గర్వకారణం అని తెలియజేశారు కానూరి బద్రీనాథ్ మాట్లాడుతూ ఆర్ వి ఎస్ రాజు గారు ఆత్మ తృప్తిగా మనస్సాక్షిగా ఏవైనా ఏ పనైనా చేస్తారని అలాగే ప్రతి ఒక్కరిని ఆదుకుంటారని తెలియజేశారు కార్యక్రమంలో రాజమండ్రి నుంచి శ్రీమతి రమాదేవి గారు లెక్చరర్ చిత్రలేఖన రంగం నుంచి తణుకు శాస్త్రి గారు  సాహసరంగా నుంచి శ్రీనివాస్ వర్మ ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత కానురి బద్రీనాథ్ గణపవరం ప్రముఖులు ఆర్యవైశ్య వర్తక సంఘ సభ్యులు అలయన్స్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు బీసీ ఎంప్లాయిస్ తూర్పుగోదావరి అధ్యక్షులు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుడి కాలువ గేటు సాంకేతిక లోపం వలన రైతులో ఆందోళన



లింగసముద్రం మండల రిపోర్ట్ కె సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసంద్ర మండలం రాళ్లపాడు రిజర్వాయర్ కుడి కాలువ గేటు సాంకేతిక లోపం వల్ల చిన్నపని పొలాలు నీరు అందక ఎండిపోతునయి రైతులు వాపోతున్నారు. ఇప్పుడు పొలాల్లో నీళ్లు లేకపోవడం వల్ల కలుపు బీడులు అయిపోతుంది ఎకరాకు పదుల సంఖ్యలో కూలీలు పెడతారు అని భయాలు వ్యక్తం చేస్తున్న రైతన్న రిజర్వాయర్ కింద పది సంవత్సరాల నుంచి పంటలు లేక అప్పుల ఊబిలో  కోరుకుపోయిన రైతాంగం ఈ సంవత్సరమైనా పంట పండిద్దామని నాటితే ఈ దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు త్వరగా గేట్లు బాగు చేయించి నీటిని విడుదల చేయాలని కోరుకుంటున్నారు అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లు ఉంది చెరువు పూర్తి స్థాయిలో నిండినప్పటికీ రైతులు పంటలు ఎండబెట్టుకునే పరిస్థితి వచ్చింది రైతుల ఆందోళన చెందుతున్నారు.

## భాస్కర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
## అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)



పార్వతీపురం మన్యం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ ,(శుభోదయం న్యూస్):పార్వతీపురం మన్యం జిల్లా,ఏఎస్పి అంకిత సురానా (ఐపీఎస్) కి ఏఐఎస్ఎఫ్ వినతి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ మాట్లాడుతూ  పార్వతీపురం మండలం బాలగోడబ సమీపంలో బస్సు బోల్తాప్ పడింది అన్నారు. ఈ యాక్సిడెంట్లో క్లీనర్ అక్కడక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. కొంతమంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటకు వచ్చారన్నారు. విద్యార్థులు నెమ్మదిగా వెళ్ళమని చెప్పిన డ్రైవర్ మద్యం మత్తులో పట్టించుకోలేదన్నారు. కావున చెడు అలవాట్లు ఉన్న డ్రైవర్లను ఎలా నియమిస్తారు అన్నారు. కావున పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అనేక విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడుపుతున్నారన్నారువాటిపై నిగా ఉంచి చర్యలుచట్టపరమైన  తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమరాజు మరియు సహాయ కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎం పాఠశాల గుర్తింపు రెన్యువల్ చేయాలి...
## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. రైతు సంక్షేమ సంఘం కలెక్టర్ కి విన్నపం



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి సిబిఎం బాలికొన్నత పాఠశాల గుర్తింపు  రెన్యూవల్ వెంటనే చేయాలని సిపిఐపట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్.రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు జిల్లా కలెక్టర్ గారిని పత్రికా ప్రకటనలో  కోరారు. ఆదివారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ స్కూల్ గుర్తింపురెన్యువల్ చేయకపోవడం వలన  విద్యార్థులు భవిష్యత్తు అకమ్య గోచరంగా తయారయ్యే పరిస్థితి వస్తుందని. కావున స్కూల్లో చదువుతున్న విద్యార్థుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్కూల్ రెన్యువల్ చేయాలని కోరారు. సిబిఎం బొబ్బిలి పట్టణంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలు. అఖిల భారత విద్యార్థి.యువజన సమాఖ్యలు %ూఅంట. ూఅఎట%.ప్రజా సంఘాలు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్. స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పైపలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం వలన ఆ స్కూల్ కరస్పాండెంట్ ను సస్పెండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. సిబిఎం పాఠశాల గుర్తింపు రెన్యూవల్ కోసం కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్కూల్ గుర్తింపు రెన్యువల్  చేయకపోవడంతో  ఏప్రిల్ నెలలో పదో తరగతి పరీక్షలు జరుగుతాయని, గుర్తింపు రెన్యూవల్ అవ్వకపోతే విద్యార్థులు పరీక్షలు రాసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.  జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి సిబిఎం స్కూల్ అక్రమరిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయాలి  పాఠశాల గుర్తింపు రెన్యూవల్ చేసి విద్యార్థులు భవిష్యత్తుకు అండగా ఉండాలని కోరారు.  ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుకోట అప్పన్న. వై బాబ్జి పాల్గొన్నారు.

# అభిమాని ఉచిత టైలరింగ్ ట్రైనింగ్
# శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ:




విజయనగరం జిల్లా, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):డిసెంబర్ 09:అభిమాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 45 రోజులుగా అభిమాని సంస్థ కార్యాలయం నందు నిర్వహిస్తున్న  ఉచిత టైలరింగ్ శిక్షణలో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఈరోజు కార్యాలయంలో అభిమాని సంస్థ చైర్మన్ రెడ్డి రాజగోపాల్ నాయుడు , ట్రైనీ చిన్న చేతుల మీదుగా సర్టిఫికెట్ ల పంపిణీ చేయడం జరిగింది.

# : డిసెంబర్ 9 - అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం - లోక్ సత్తా!




విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): 2003 అక్టోబర్ 31వ తేదీన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగింది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో జరగనున్న అవినీతి వ్యతిరేక కన్వెన్షన్ కోసం అడహాక్ కమిటీ రూపొందించిన తుది నివేదికను ఈ సమావేశంలో చర్చించి ఆమోదించారు. 2003 డిసెంబరు 9 నుండి 11వ తేదీ వరకు మెక్సికోలోని మెరిడాలో తుది సంతకాల కోసం అత్యున్నత స్థాయి రాజకీయ సమావేశం జరిగింది. ఇలా ఐక్యరాజ్య సమితి అవినీతి వ్యతిరేక కన్వెన్షన్ నివేదిక ఆచరణలోకి వచ్చింది. అందుచేత డిసెంబరు 9వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి 58/222 తీర్మానం ద్వారా ప్రకటించింది. 2004 డిసెంబరు 9 నుండి ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినంగా పాటింపబడుతున్నది అని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం, అలాగే మంచి పాలనకు కూడా అవినీతి అడ్డంకి అవుతుంది. ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థ పెంపొందాలన్నా, అభివృద్ధి జరగాలన్నా, సుపరిపాలన ప్రజలకు అందించాలన్నా అవినీతి అంతం చూడాలి. ప్రజల సొమ్ము అక్రమార్జన పరుల కాకూడదు. అవినీతి పరులు ప్రజల సొమ్ము దిగమింగి ఏ స్విస్ బ్యాంకుల్లో దాచేసినా లేక దేశంలోనే ఆస్తులు సంపాదించుకున్నా అలాంటి అక్రమ డబ్బును, వారి ఆస్తులను  స్వాధీనం చేసుకుని వాటిని ప్రజల పరం చెయ్యాలని ఐక్యరాజ్య సమితి తీర్మానం పేర్కొంది. ప్రజల పన్నుల డబ్బు ప్రజోపయోగానికి ఖర్చు కావాలి. దానికి ఆయా వ్యవస్థలో అవినీతి ఉండకూడదు. అవి సంక్షేమ పథకాలే కావచ్చు, పౌర సేవలే కావచ్చు, కాంట్రాక్టులు, లైసెన్సులు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలే కావచ్చు. వీటిలో అవినీతి ఉండకూడదు. దానికి పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం మాత్రమే అవినీతికి విరుగుడు అని ఐక్యరాజ్య సమితి తీర్మానం చెప్పింది. ఐక్యరాజ్య సమితి రూపొందించిన అవినీతి వ్యతిరేక తీర్మానం పై 2003 లో మన దేశం సంతకం చేసింది. కాని ఆ తీర్మానం అమలుకు ఏడేళ్లు పట్టింది. 2011 మే నెలలో పార్లమెంటు ఆమోదించింది. ఈ అవినీతి కట్టడికి పౌరులుగా మన వంతు బాధ్యతను కూడా మనం నిర్వర్తించాలి. ప్రభుత్వ కార్యాలయాలలో మనకు కావలసిన సేవల కోసం లంచం ఇవ్వను అని గట్టిగా తీర్మానించు కోవాలి. లంచం ఇవ్వడం తీసుకోవడం రెండూ నేరమే. మన పిల్లలకి కూడా లంచం తీసుకోవడం వలన జరిగే అనర్థాల గురించి చెప్పాలి. ప్రభుత్వాలు కూడా అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని తక్షణమే వారిని విధుల నుండి తొలగించి వారు అక్రమంగా సంపాదించిన ఆస్తి మొత్తం ప్రభుత్వ పరం అయ్యేట్టుగా చర్యలు తీసుకోవాలి. ప్రతి పౌరుడు కూడా నేను అవినీతికి పాల్పడనని, ప్రోత్సహించనని, అవినీతి అంతం కోసం జరిగే అన్ని ప్రయత్నాలలో భాగస్వామిగా ఉంటానని గట్టిగా సంకల్పించినప్పుడే ఈ అవినీతి భూతాన్ని అరికట్టగలం అని దామోదర రావు అన్నారు.

# వివాహ రిసెప్షన్ వేడుకలో... కదిరి బ్రదర్స్




పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): శీలంవారిపల్లి గ్రామానికి చెందిన కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్2 కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు గారి మనమడు  రాకేష్ ,అమూల్య ల వివాహ రిసెప్షన్  వేడుక సోమవారం  హైదరాబాద్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు,కదిరి బాబురావు  విద్యాసంస్థలు ఛైర్మెన్ కె వి ప్రకాశ్ రావు,సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కోశాదికారి కదిరి బాలకృష్ణ, హాజరై  వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో  రక్షత పార్మ కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు,కదిరి రాజేష్ ,ఇరగని చలపతి రావు, కొవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ టి బాబురావు,గోనూ చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నారాలోకేష్ చేపట్టిన
# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని.....

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ దృష్టికి తీసుకెళ్లిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు





APPALANAIDU KALISETTI
MEMBER OF PARLIAMENT, LOK SABHA
Vizianagaram - Andhra Pradesh

9th December, 2024

To
Shri Dharmendra Pradhan ji,
Minister of Education
Government of India
New Delhi

Respected Sir,

I hope this letter finds you in good health and high spirits. I am writing to bring to your attention a remarkable achievement by the state of Andhra Pradesh under the visionary leadership of Chief Minister Shri N. Chandrababu Naidu and Education Minister Shri Nara Lokesh.

Andhra Pradesh has created history by organizing mega parent-teacher meetings across 45,094 schools in the state. This initiative witnessed the active participation of over 72 lakh parents, who engaged in meaningful discussions with 1.85 lakh dedicated teachers. This large-scale program has set a benchmark in fostering collaboration between parents and educators to ensure the holistic development of children.

Such initiatives underline the importance of parental involvement in education and highlight the state's commitment to quality education. These efforts will undoubtedly contribute to improving learning outcomes, enhancing the academic prospects of students, and fostering a culture of accountability and support in the education system.

I believe this initiative could serve as a model for other states to replicate, enabling a nationwide push towards better educational outcomes and active community involvement. It is my humble suggestion that the Ministry of Education recognize this exemplary effort and explore ways to support and promote similar programs across the country.

Thank you for your time and attention to this matter. I am confident that under your able guidance, the Indian education system will continue to thrive and transform the future of our nation's youth.

With regards,

Yours Sincerely,
(Appalanaidu Kalisetti)

విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్(శుభోదయం న్యూస్): నారా లోకేష్  ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ దేశానికే ఆదర్శం అని కితాబునారా లోకేష్ గారికి  శుభాభినందనలు తెలిపిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్. అన్ని రాష్ట్రాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తే బావుంటుందని ఆశాభావం వ్యక్తం చేసిన ధర్మేందర్ ప్రధాన్న్యూ ఢిల్లీవిద్యాశాఖ మంత్రిత్వ కార్యాలయంభారత పార్లమెంటుఈరోజు పార్లమెంట్ సమావేశాల అనంతరం గౌరవ  కేంద్ర విద్యాశాఖ మంత్రివర్యులు "శ్రీ ధర్మేందర్ ప్రధాన్" గారిని కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి "శ్రీ నారా లోకేష్" గారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ కార్యక్రమం గురించి వివరించిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 45,094 పాఠశాలల్లో మెగా తల్లిదండ్రులు-గురువుల సమావేశాలు ఘనంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రం చరిత్ర సృష్టించిన విషయాన్ని, ఈ కార్యక్రమంలో 72 లక్షలకుపైగా తల్లిదండ్రులు పాల్గొని, 1.85 లక్షలమంది బోధన సిబ్బందితో ఆత్మీయ చర్చలు జరిపారని, ఈ కార్యక్రమం విద్యారంగంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి గొప్ప అడుగు వేసిందనీ అప్పలనాయుడు గారు కేంద్రమంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ గారికి కార్యక్రమం జరిగిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు మరియు అందరూ ప్రజాప్రతినిధులు పాల్గొన్న విషయాన్ని కూడా తెలియజేశారుఇటువంటి కార్యక్రమాలను దేశమంతటా చేసినచో భారతదేశ విద్యావ్యవస్థ లో గొప్ప అభివృద్ధిని సాధించవచ్చని అప్పలనాయుడు గారు వినతిపత్రం ద్వారా కోరారు. అయితే దీనిపై స్పందించిన కేంద్రమంత్రి శ్రీ ధర్మేందర్ ప్రధాన్ గారు... ఇది బృహత్తర కార్యక్రమం అని, దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలుకై కృషి చేస్తానని తెలియజేశారుఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి,ఆంధ్ర రాష్ట్రంలో విద్యావ్యవస్థ లో అభివృద్ధి కి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యంగా విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# బొబ్బిలి మేదర బంద జంక్షన్ వద్ద
# ఉన్న వైన్ షాప్ తీసేనంత వరకు మా పోరాటం ఆగదు.!!



విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):డిసెంబర్ 09:బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో 9వ. వార్డ్ లో ఉన్న మేదర బంద జంక్షన్ వద్ద వైన్ షాప్ తొలగించాలని మహిళలు డిమాండ్...బడి పక్కన,గుడి పక్కన ఉన్న వైన్ షాప్ వేరే చోట పెట్టుకోవాలని అధికారులకు కంప్లైంట్స్



ఇచ్చాము కానీపట్టించుకోని అధికారులు. ఈ వైన్ షాప్ తీసినంత వరకు మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో గెంబలి నవీన. సిద్ధ. అనసూర్య కుమారి. తదితరులు పాల్గొన్నారు.

# విన్యూ సదస్సులను
# ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలి

## మలినేని శ్రీనివాసులు, చిలంకూరు సర్పంచ్





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపరచి సులువుగా పరిష్కరించుకునే మార్గాలు ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని  ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివాసులు అన్నారు. సోమవారం చిలంకూరు లో మలినేని అధ్యక్షతన రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వివిధ కారణాలతో రెవెన్యూలో ఎన్నో పెండింగ్ కేసులు ఉన్నట్లు అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం  తో ప్రతి రెవెన్యూ సమస్య సులభతంగా పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలినేని శ్రీనివాసులు, తాసిల్దార్ బి వి రమణ రావు, పిరికిటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పిరికిటి శుభరత్తమ్మ, ఆర్ ఐ మల్లికార్జునరావు, ఎండోమెంట్ ఈవో గిరిరాజు నరసింహబాబు, వీఆర్వో రసూల్, మలినేని వెంకటనారాయణ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పుణ్యక్షేత్రాలను సందర్శించిన యారవ శ్రీనివాసులు





ప్రకాశం జిల్లా బ్యూరో - (శుభోదయం న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రాలు అహోబిలం , యాగంటి క్షేత్రం, మహానంది క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా యారవ మాట్లాడుతూ అయ్యప్ప మాలలో ప్రముఖ క్షేత్రాలను దర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషం కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# అంబల పూజకు
# డాక్టర్ ఉగ్ర ను ఆహ్వానించిన కావిటి, గుత్తి



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): మంగళవారం సాయంత్రం పామూరులో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద జరుగు అంబల పూజ కు  కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ముగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించిన దేవస్థానం మాజీ అధ్యక్షులు కావిటి సుబ్బయ్య, దేవస్థాన అధ్యక్షులు గుత్తి రాజా. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాకర్తల సమావేషానికి తరలి వచ్చిన మహామహులు



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారయణ (శుబోధయం న్యూస్): జనం గుండెల్లో జగన్ శాశ్వితం మని ప్రభుత్వం అధికారంలోకి రాకపోయిన బయ పడకుండగా 5 నెలల వ్యవదిలోనే పార్టీ బలపడి కార్యాకర్తలు ఉవ్వెత్తున  ఎగసిన కేరాటాళ్ళా ,  పోరాటాలకు సిద్ధమయి పోయారని పలువురు వ్యాక్యనించారు. ప్రకాశంజిల్లా యర్రగొండపాలెం పట్టణం లోని వినుకొండ రోడ్ వైష్ణవి గార్డెన్స్ లో ఎంఎల్ ఏ తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన  జరిగిన కార్యార్తల సమావేషానికి వైసీపీ రాష్ట్ర అతిరథమహారథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న  పార్టీ  పదవులు  రద్దయి పోయాయని పార్టీ నిర్మాణం కోసం కదంతొక్కె సైన్యాన్ని మళ్ళీ సిద్దం చెస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షంగా పరమార్శలకు వెళ్ళీన తెలుగుదేశం పార్టీ భయపడి పోయి కేసులు  పెడుతున్నారని పలువురు ధ్వజమెత్తారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో వైసీపీ ఓటర్ల దెబ్బకు ఈవీఎం పనిచెయకుండగా పోయాయని ఆరోపించారు. ఈ కార్యాక్రమంలో ఎంఎల్ఏ తాటిపర్తి చంద్రశేఖర్ తో పాటు  ముఖ్యఅతిదులు  రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు , జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మ , జిల్లాపార్టీ అధ్యక్షులు భూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , పార్లమెంట్ ఇంచార్జీ చెవిరెడ్డి బాస్కరరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల టెండర్ ఆదాయం రూ. 1.15 లక్షలు



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్ ):మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు సోమవారం సీల్ టెండర్ కం బహిరంగ వేలంలో చెప్పుల స్టాండ్ 01.01.2025 నుండి



31.12.2025 వరకు 1లక్ష 15 వేలు 1,15000 రి కు ఏ. అరవింద్ మెదక్ హక్కు పొందారు.మిగతావి కొబ్బరికాయలు,ఒడి బియ్యము,తలానీలాలు,కొబ్బరి ముక్కలు,పూజ సామాగ్రి సరైన పాట రానందున మిగతా టెండర్లను వాయిదా వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ కె.సుధాకర్ రెడ్డి సహాయ కమిషనర్ రావడం జరిగింది.ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,పోలీస్ సిబ్బంది,టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ): తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను, ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లోని యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని, యువజన కాంగ్రెస్ పార్టీ బాలనగర్ మండల అధ్యక్షుడు వెంకటేష్ పోలిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....




సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం ప్రభుత్వ పాఠశాలలో బుక్స్, పెన్సు, ఫ్రూట్స్, పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్, కంటోన్మెంట్ ఉపాధ్యక్షుడు తరుణ్ రాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ రెడ్డి, కిరణ్ గౌడ్, అరవింద్, కిషోర్ నాయుడు, కలికోట శంకర్, తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## వలిగొండ పి .ఎస్. పరిధిలోఅనుమానాస్పద మృతి దర్యాప్తుచేస్తున్నామన్న ఎస్,ఐ, యుగేందర్ గౌడ్



వలిగొండ, మండల రిపోర్టర్ - వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామా స్టేజి తర్వాత రోడ్డు ప్రక్కన సోమవారం రోజు ఉదయం 8.00 గంటల సమయంలో అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తి మృతదేహం ఏదుళ్ల గూడెం స్టేజి వద్ద ఉన్నదని మృతుడి భార్యకు సమాచారం అందింది,విషయం తెలిసిన వెంటనే వలిగొండ పోలీస్ స్టేషన్ వెళ్లి మృతుడి భార్య పిర్యాదు చేసినది. మృతుడి భార్య సందేల శారద భర్త శివ్వయ్య గ్రామం మాదారం మండలం బీబీనగర్ 08.12.2024 న తన భర్త సందేల శివ్వయ్య ఇంటి నుంచి వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి ఆటో కిరాయి వెళుతున్నానని చెప్పి వెళ్ళడనీ ఇంటికి తిరిగి రాలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నది,మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## టెంట్ హౌస్ ప్రారంభోత్సవం మరియు అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న పటాన్చెరు నియోజకవర్గ బి ఆర్ స్ పార్టీ నాయకులు



జిన్నారం: (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కొడకాంచి లో మహేష్ నూతన టెంట్ హౌస్ ను ఆదర్శ్ రెడ్డి జి వెంకటేశం గౌడ్ రిబ్బన కటింగ్ చేసి ఓపెనింగ్ చేశారు. మరియు




గడ్డ పోతారం పులిగిల్ల ఫంక్షన్ హల్ లో ప్రకాశం చారి గారి అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న బి ఆర్ స్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గం నాయకులు కోలన్ బల్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, ఆదర్శ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, కొడకంచి మాజీ సర్పంచ్ శివరాజ్, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, సురేందర్ గౌడ్,నరేందర్, ఆంజనేయులు, శ్రీశైలం,గణేష్, సింహ రెడ్డి, రాజు గౌడ్,పెంటేష్, వేణు, కుమార్, సాయి భరత్, శ్రీనివాస్ యాదవ్,శెట్టి సతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా వల్లే తెలంగాణ : నీలం మధు ముదిరాజ్ చిట్కుల్లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్): నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తమ పార్టీని పణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదిన పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా



అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. తల్లి సోనియమ్మ కృషితోనే అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసిన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. సోనియా మీద అభిమానంతోనే, ఆమె త్యాగాలను గుర్తించి, తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రాన్ని ఇచ్చారన్న గౌరవంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టారన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని వివరించారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడ్డ అన్ని వర్గాలను గుర్తించి సమ న్యాయం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో వేములకొండ గ్రామంలో ఇసుక అక్రమరవాణా కేసు నమోదైంది. సోమవారం రోజు వేములకొండ గ్రామ శివారు నుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిన వెంటనే ఎం.డి.జాఫర్ ఎ ఎస్ఐ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఒక వ్యక్తిని పట్టుకున్నారు, షేక్ రోహిత్ తండ్రి ఖాసిం పీరా వయస్సు (28) సంవత్సరాలు వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ వేములకొండ గ్రామం వలిగొండ మండలం నిందితుడు తన ట్రాక్టర్ యజమాని మంటిపల్లి రమేష్ తండ్రి మల్లయ్య సూచనలతో వేములకొండ గ్రామ శివారులోని మూసీ నది నుండి ఇసుకను దొంగిలించి అవసరమైన వ్యక్తులకు సరైన అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేసినట్లు నేరాన్ని అంగీకరించాడు. ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో నిందితుడి యొక్క అంగీకారంతో కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎం.డి జాఫర్ తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో....

### జిల్లా అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షుల సమావేశం



పటాన్చెరు: (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షుల సమావేశం, నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు శాంత కుమార్ వీచేసి కార్యాల శాల కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల అధ్యక్షులను బూత్ కమిటీలు క్రియాశీల సభ్యత్వాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్



మాట్లాడుతూ అమీన్పూర్ మండలంలో గల 24 బూతులకు గాను 24 బూత్ కమిటీల అధ్యక్షులను 100% ఏసీ ఆ యొక్క పత్రాలను జిల్లా అధ్యక్షురాలు గోదావరికి అందజేయడం జరిగింది. అదేవిధంగా మండలంలో ఐదు వేలకు పైచిలుకగా బిజెపి నంబర్ షిప్ చేసి పటాన్చెరు అసెంబ్లీలో అమీన్పూర్ మండలం మొదటి స్థానంలో ఉండడం సంతోషకరమని రాష్ట్ర నాయకులు శాంత కుమార్ అభినందనలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా 27 క్రియాశీల సభ్యత్వాలు చేయించడం జరిగింది ముఖ్యంగా ప్రతి బూత్ కమిటీలో ముగ్గురు మహిళలకు అవకాశం కల్పిస్తూ భారతీయ జనతా పార్టీ మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని ఈర్ల రాజు ముదిరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, అమీన్పూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, నాయకులు పాల్గొనడం జరిగింది.

## వి హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్ ): టిఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ యువజన నాయకుడు బండారి సంతోష్ గారు అకాల మరణం చెందినారు వారి ఇద్దరు ఆడపిల్లలు పెద్దదిక్కు కోల్పోయి అనాథలుగా అయ్యారు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అందరు కూడా



కోరడంతో గౌరవనీయులు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాల్ల హరీష్ రెడ్డి గారు స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చినారు వారిద్దరి పిల్లలకు సంవత్సరానికి చదువుల నిమిత్తం ఒక్కొక్కరికి 25వేల రూపాయల చొప్పున ఆ కుటుంబానికి పదోవ తరగతి వరకు సంవత్సరానికి 50,000 చొప్పున సాయం అందించడానికి ముందుకు వచ్చినారు ఈ సందర్భంగా ఆ విషయాన్ని తెలియజేస్తూ వారి తల్లిదండ్రులైనటువంటి మాజీ ఎంపీపీ వ్యాళ్ళ అనసూయ రామ్ రెడ్డి గారు వచ్చి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ కూడా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అదేవిధంగా ప్రతి సంవత్సరం పిల్లల చదువులకై ముందుకు వచ్చినందుకు వారికి రామగుండం నియోజకవర్గం కార్యకర్తలు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి జావేద్ పాషా, తోడేటి శంకర్ గౌడ్ .వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఇన్చార్జ్ సిగిరి రాము చల్లా రవీందర్ 40డివిజన్ అధ్యక్షులు .బూరుగు వంశీకృష్ణ, కొండ సురేష్ , పోయిల రవికుమార్, కిరణ్ జి.ఆయిల నాగరాజు, బోయిని రాజశేఖర్, శశిభూషణ్, చల్ల మణికంఠ, షఫీ ఖాన్, భానుచందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ స్థల ఆక్రమణపై చర్యలేవి.. - మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి.

కేంద్రమైన మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రోజురోజుకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, దీంతో ఆక్రమణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహారం కొనసాగుతుందని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆరోపించారు. మక్తల్ మార్కెట్ యార్డులో ఓ వ్యాపారి మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో వ్యాపారులకు నామమాత్రపు రేటుతో ఒక్కొక్కరికి 400 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఓ వ్యాపారి 400 గజాల స్థలానికి బదులుగా ముందు వైపు దాదాపు 12 ఫీట్ల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ విషయమై మార్కెట్ యార్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో కేటాయించిన దుకాణ సముదాయాలలో వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఇతర వ్యాపారాలను కొనసాగిస్తున్నారని, దీంతో రైతులు తమ పంటలను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు.

## టీటీడీని అభినందించిన సీఎం చంద్రబాబు



తిరుపతి సిటీ : తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం పట్ల ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టిటిడిని అభినందించారు. ఎక్స్ వేదికగా అభినందనలను పోస్ట్ చేస్తూ తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల దివ్య వైభవాన్ని వీక్షించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్రమైన పండుగ తమ హృదయాలను నింపడానికి అమ్మవారి అనంతమైన అనుగ్రహానికి ప్రగాఢ చిహ్నంగా పనిచేస్తుందన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో, మన సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిపారన్నారు. టిటిడి ప్రణాళికాబద్ధంగా ముందు చూపుతో ఏర్పాట్లు చేసుకుని, క్షేత్ర స్థాయిలో అమలు చేయడం వల్ల భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు అందేలా చేశారని సిఎం అభినందించారు. ఈ ఏడాది తిరుచానూరులో వార్షిక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28న ప్రారంభమై డిసెంబర్ 6 న ముగిశాయి. పంచమీ తీర్థం సందర్భంగా పవిత్ర పద్మ పుష్కరిణిలో వేలాది మంది భక్తులు పంచమి తీర్థ స్నానం ఆచరించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి యంత్రాంగం, జిల్లా పోలీసులు, తిరుచానూరు పంచాయతీ అధికారులు సమన్వయంతో భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి పలు ఏర్పాట్లు చేశారు. టిటిడి చేసిన ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేయడం పట్ల సిఎం చంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత



తెలంగాణ : తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్త నెలకొంది. సోమవారం ఉదయం కేటీఆర్, హరీశ్ రావు సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అదానీ, రేవంత్ రెడ్డి ఫొటోతో కూడిన టీ షార్టులను ధరించడం పట్ల భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేస్తూ గేటు వద్దనే అడ్డుకున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారని కేటీఆర్ వారిని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో భద్రతా సిబ్బందికి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ప్రజాప్రతినిధులు నినదించారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ నిరసన చేసి నినాదాలు చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ నిరసనకు ముందు గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. ఆ తరువాత అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లారు. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది.

## రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం - ఆలస్యంగా రైళ్ల రాకపోకలు





కమలాపూర్ (హనుమకొండ) : రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో తలెత్తిన లోపంతో బల్లార్ష మీదుగా వెళ్లే రైళ్లన్నీ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో చాలాసేపు ఆగిపోయాయి. ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో సిగలింగ్ వ్యవస్థ స్తంభించింది. అన్ని ట్రాక్‌లపై ఎర్రబల్బులే వెలగడంతో ఆ సమయంలో బల్లార్ష వైపు నుంచి వచ్చిన రైళ్లను ఉప్పల్ స్టేషన్‌లో నిలిపివేశారు. అనంతరం స్టేషన్ మాస్టర్ పీఎల్ షీట్ (రైలు వెళ్లేందుకు అనుమతిపత్రం) ద్వారా రైళ్లను పంపించారు. కాజీపేట, వరంగల్ వైపు నుంచి వస్తున్న రైళ్లను హసన్‌పర్తి స్టేషన్ నుంచే వేగం తగ్గించి, లోకోపైలట్లతో వాకీటాకీల్లో మాట్లాడుతూ.. వారికి సూచనలు ఇస్తూ రైళ్ల రాకపోకలు సాగించారు. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9.49 గంటలకు వచ్చి ట్రాక్‌పై నిలిచిపోగా.. అరగంట తర్వాత అధికారులు పీఎల్ షీట్ రాసిచ్చి పంపించారు. అలాగే రాజధాని, ఇతర ఎక్స్‌ప్రెస్‌లు, గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు కూడా నిలిచిపోయాయి. సిర్పూర్ కాగజ్‌నగర్–సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సుమారు 1.45 గంటల పాటు ఉప్పల్ సమీపంలో ట్రాక్‌పై నిలిచింది. కాగా అర్ధరాత్రి వరకు కూడా లోపాన్ని సరిచేయలేకపోవడంతో పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. కాజీపేట, సికింద్రాబాద్‌ల నుంచి వచ్చిన ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, సిగలింగ్, టెక్నికల్ విభాగాల అధికారులు, ఆర్పీఎఫ్ అధికారులు ఉప్పల్ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి గేటు నుంచి స్టేషన్ వరకు సిగ్నలింగ్ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇటీవల వేసిన కేబుల్‌లో ఎక్కడో లింక్ తెగిపోయిందని భావిస్తున్నారు.

### గేటు తెరవక వాహనదారుల అవస్థలు..

సిగ్నలింగ్ వ్యవస్థ స్తంభించడంతో హుజూరాబాద్–పరకాల నాలుగు వరుసల ప్రధాన రహదారి లెవల్ క్రాసింగ్ వద్ద ఉదయం నుంచి గేటు తెరవలేదు. దీంతో ఈ మార్గంలో కరీంనగర్ జిల్లా నుంచి మహారాష్ట్ర వైపు వెళ్లే బగ్గు లారీలు వంద వరకు నిలిపోయాయి. హుజూరాబాద్, పరకాల మధ్య తిరిగే బస్సులు రెండువైపులా ఉప్పల్ స్టేజీ వరకు వచ్చి ప్రయాణికులను దించేసి, తిరిగి వెనక్కి వెళ్లిపోయాయి. వాహనదారులు మరోమార్గం గుండా చుట్టూ తిరిగి రాకపోకలు సాగించారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి 7.30 ప్రాంతంలో గేటును తెరవడంతో వాహనాల రాకపోకలు సాగాయి.

## 'పూర్' కేటగిరీలో కొనసాగుతున్న గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గత నెలరోజుల కన్నా ఇప్పుడు గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయి. గాలి నాణ్యతలు తీవ్ర స్థాయి నుంచి.. వెరీ పూర్ కేటగిరీ.. ఆ తర్వాత.. కొన్నిరోజులుగా 'పూర్' కేటగిరీలో నమోదవుతున్నాయి. తాజాగా ఈరోజు (సోమవారం) ఉదయం 8 గంటల సమయంలో ఎక్యూఐ 231 వద్ద నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. అయితే గాలి నాణ్యతలు మెరుగుపడినా..దట్టమైన పొగ మంచు వల్ల దృశ్యమానత పరిమితంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. కాగా, ఢిల్లీలో కొన్ని ప్రాంతాలు అలీపూర్ 239, ఆనంద్‌పూర్ 276, అశోక్ విహార్ 254, బవానా 280, బురారి 220, సిఆర్ఆర్ఐ మథురా రోడ్ 152, డిటియు 196, ద్వారకా సెక్టార్ 8 : 291, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 242, లోధి రోడ్ 154, ముండ్కా 315, నరేలా 249, పూసా 170, వివేక్ విహార్ 230 వద్ద ఎక్యూఐలు నమోదయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

## పాలస్తీనాకు మరో వంచన



పాలస్తీనా విషయమై ఐక్యరాజ్యసమితి ఈ నెల 3వ తేదీన ఒక చిత్రమైన తీర్మానం చేసింది. దాని ప్రకారం పాలస్తీనా, ఇజ్రాయెల్ అనే రెండు స్వతంత్ర దేశాల ఏర్పాటు గురించి చర్చించేందుకు దేశాధినేతల సమావేశం ఒకటి వచ్చే జూన్ నెలలో జరుగుతుంది. అందుకు ఆతిథ్య దేశాలుగా సౌదీ అరేబియా, ఫ్రాన్స్ వ్యవహరిస్తాయి. ఈ తీర్మానం స్థూలం గా చూసేందుకు ఎంతో ఆహ్వానించ దగినదిగా తోస్తుంది. కాని కొంత విశ్లేషించినపుడుగాని అందులోని వంచన ఏమిటో బోధపడదు. పాలస్తీనా, ఇజ్రాయెల్ రెండు స్వతంత్ర దేశాలుగా ఏర్పడాలనే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి చేయటం ఇది మొదటి సారి కాదన్నది ఒకటి. దేశాధినేతల సమావేశం అవసరమని భావిస్తే ఆ కార్యక్రమాన్ని మరో ఆరు మాసాలకు గాని జరపకపోవటమన్నది రెండవది. దాని నిర్వహణా బాధ్యతను పాలస్తీనా పట్ల నిజాయితీ చూపని సౌదీ అరేబియా, ఫ్రాన్స్‌లకు అప్పగించటమన్నది మూడవది. ఈ మూడు కోణాల వివరాలను చూస్తూ పోయినపుడు అంతా తేటతెల్లమవుతుంది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల సంఖ్య 193 కాగా, అందులో 146 పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి దౌత్యసంబంధాలు కూడా ఏర్పాటు చేసుకున్నాయి. వాటిలో ఫ్రాన్స్ లేదు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఇటీవల ఈ విషయమై ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తాము పాలస్తీనాను గుర్తించగలమని, "కాని ఉపయోగకరమైన సమయంలో మాత్రమే" (ఓన్లీ ఎట్ ఏ యూజ్ ఫుల్ మొమెంట్). అన్నారు. ఉపయోగకరం అంటే ఏమిటి, ఎవరికి ఉపయోగకరం, అది ఎటువంటి పరిస్థితులలో ఏర్పడుతుంది అనే వివరణ లేవీ ఆయన ఇవ్వలేదు. కనుక ఎవరి నిర్వచనాలు వారు చెప్పుకోవచ్చు. పోతే పాలస్తీనాలో తీవ్రమైన అణచివేత సాగిస్తున్న ఇజ్రాయెల్‌కు మొదటి నుంచి ఆయుధ సరఫరాలు చేసిన నాటో రాజ్యాలలో ఫ్రాన్స్ ఒకటి. ఆ సరఫరాలనైతే ఇటీవల ఆపివేసింది గాని, ఆయుధాల విడి భాగాలును నేటికీ రవాణా చేస్తూనే ఉంది. పాలస్తీనాను గుర్తించటపై మాక్రాన్ వైఖరిని, తన ఆయుధ వ్యాపార విధానాన్ని గమనించినపుడు, ఈ విషయమై ఫ్రాన్స్ నిజాయితీ గురించి ఏమనిపిస్తుంది? ఇటువంటి విషయాలపై చర్చకు ఆతిథ్యమిచ్చే దేశానికి బాధిత పక్షం పట్ల సానుభూతి, అనుకూలత ఉండాలి. లేదా కనీసం తటస్థత ఉండాలి. పై వివరాలను చూసినపుడు ఫ్రాన్స్ తటస్థమని అనగలమా? అటువంటపుడు, చర్చలలో ఎవరి ప్రయోజనాల కోసం వారు పని చేయవచ్చుననే ప్రశ్నపై ఎవరి అభిప్రాయాలకు వారు రావచ్చు. సౌదీ అరేబియా విషయానికి వస్తే ఆ దేశం పాలస్తీనాను గుర్తించటం వరకు బాగున్నది. కాని తక్కిన వేవీ బాగా లేవు. అరబ్ ప్రపంచంలో ఈజిప్టుతోపాటు సౌదీ అరేబియా అగ్రదేశం. ఆర్థికంగా తనదే మొదటి స్థానం. కాని ఎప్పుడో 1967లో పాలస్తీనా కోసం ఇతర అరబ్ దేశాలతో కలిసి ఇజ్రాయెల్‌పై ఆరు రోజులపాటు జరిపిన యుద్ధం తర్వాత నుంచి సౌదీ నాయకత్వపు వైఖరి క్రమంగా మారుతూ వస్తున్నది. పాలస్తీనా పట్ల శ్రద్ధ తగ్గటం మొదలైంది. ముఖ్యంగా, అరబ్ ప్రపంచపు నాయకునిగా ఉండిన ఈజిప్టు అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాజర్ మరణం తర్వాత పలు మార్పులు చోటుచేసుకున్నాయి. అరబ్ దేశాల నాయకత్వాలకు ప్యాన్ అరబిజం అనే అరబ్ సంఘీభావం తగ్గటం మొదలైంది. వారిలో పలువురు తమ ప్రయోజనాల కోసం అమెరికా వైపు, ఇజ్రాయెల్ వైపు చూడటం మొదటుపెట్టారు. పశ్చిమాసియాలో తన సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం, అక్కడి చమురు నిక్షేపాల కోసం, భౌగోళికంగా కీలకమైన ఆ ప్రాంతాంలో తన వ్యూహాల అమలు కోసం ఎల్లప్పుడూ ప్రయత్నించే అమెరికా, ఈ కొత్త పరిణామాలను అనువుగా చేసుకుంటూ అరబ్ దేశాలను చీల్చటం మొదలుపెట్టింది. ఇందుకు గురైన వాటిలో లేదా స్వయంగా సిద్ధపడిన అరబ్ దేశాలలో సౌదీ అరేబియా ఒకటి. వారికి ఇజ్రాయెల్‌తో పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాలనే కోరిక బలంగా ఉంది. అందుకోసం అమెరికా ప్రోత్సహిస్తున్నది. కాని ప్రస్తుతం ఇజ్రాయెల్ గాజాపై సాగిస్తున్న మారణకాండ ఇబ్బందికర పరిస్థితిగా మారింది. ఇది ఎంత త్వరగా తొలిగిపోతే అంత త్వరగా ఇజ్రాయెల్‌తో సంబంధాలన్నది వారు వేచిచూస్తున్న విషయం. ఈ సంకట స్థితి వల్లనే వారు ప్రస్తుత మారణకాండపై ఇజ్రాయెల్‌ను స్పష్టమైన రీతిలో వ్యతిరేకించటం లేదు. పాలస్తీనా బాధితులకు మానవత్వ సహాయం పట్ల కూడా చూపగలిగినంత శ్రద్ధ చూపక అరకొరగా వ్యవహరిస్తున్నారు. ఇజ్రాయెల్‌కు పూర్తి మద్దతుగా నిలిచిన అమెరికా అక్కడకు ఆయుధాలు, నిధులు నిరంతరం సరఫరా చేస్తూ, ఐక్యరాజ్య సమితిలో వ్యతిరేకిస్తూ, భద్రతా మండలి తీర్మానాలను వీటో చేస్తున్నా తన నిరసనను గట్టిగా తెలపటం లేదు. తక్కిన అరబ్ దేశాలను కలుపుకొని ప్యాన్ అరబిజం స్ఫూర్తితో ఇజ్రాయెల్‌తో అన్ని సంబంధాలను సస్పెండ్ చేసుకోవచ్చు. కాని ఇంతింత దారుణాలు జరుగుతున్నా అటువంటి కదలికలేమీ కనిపించటం లేదు. ఇటువంటి సౌదీ అరేబియా చర్చలకు ఆతిథ్యం వహించటం ఎంత విశ్వసనీయంగా తోచేదీ చెప్పనక్కరలేదు. పైగా ఈ చర్చలు మరొక ఆరు మాసాల తర్వాత వచ్చే జూన్‌లోనట. అప్పటికి పాలస్తీనాలో ఇంకా ఏమేమి జరిగేది ఎవరైనా ఊహించగలరా? ఇప్పటకే గాజాలో 40,000కు పైగా మృతి చెందారు. వారిలో అధికుల స్త్రీలు, పిల్లలు. కొన్ని లక్షల మంది నిర్వాసితులయారు. సహాయచర్యలకు ఇజ్రాయెల్ కలిగిస్తున్న ఆటంకాల వల్ల ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు ప్రజలకు సరిగా చేరటం లేదు. నిర్మాణాలు, మౌలిక వసతులు సగానికి పైగా ధ్వంసమయాయి. మరొకవైపు వెస్ట్ బ్యాంక్‌లో యూదుల అక్రమ సెటిల్‌మెంట్లు ఇప్పటకే 70,000కు చేరి ఇంకా పెరుగుతున్నాయి. అక్కడి పాలస్తీనియన్లపై ఇజ్రాయెలీ సైనికులు, సెటిలర్ల అణచివేత, భూభాగాల ఆక్రమణలు కొనసాగుతున్నాయి. దీనంతటికీ అమెరికా అధ్యక్షుడు బైడెన్ పూర్తి మద్దతు ఉండగా, కొత్త అధ్యక్షుడు ట్రంప్ విధానం కూడా ఇదే. ఇటువంటి పరిస్థితుల మధ్య జూన్ చర్చలనేవి నిజంగా జరిగినా, అప్పటికి పాలస్తీనా, వెస్ట్ బ్యాంక్‌ల పరిస్థితి ఏవిధంగా ఉండవచ్చునన్నది ఊహించటం కూడా కష్టమే. దానినట్లుంచి, ఆ చర్చలలో కొత్తగా చెప్పేదేమిటి? రెండు స్వతంత్ర దేశాలనే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి 2002లోనే మరొక మారు చేసింది. అమెరికా చొరవతో ఓస్లో ఒప్పందాలనేవి అంతకన్న ముందే (1993, 1995) జరిగాయి. ఇన్నేళ్లు గడిచినాక ఈ రెండు చిత్తశుద్ధి లేని దేశాల ఆతిథ్యం ద్వారా జూన్ చర్చలలో ఏదైనా తేలవచ్చునా? అప్పటికి పాలస్తీనాలో మిగిలే మనుషులెందరు? ఇజ్రాయెల్ మారణకాండకు వీలైనంత సమయం ఇవ్వటం కోసమేనా సమితి ఇటువంటి తీర్మానం చేసి ఇంత సమయం ఇస్తున్నది. నిర్మొహమాటంగా చెప్పాలంటే ఈ తీర్మానమే వృథా. పాలస్తీనీ పట్ల వంచన. నిజంగా ఏమైనా చేయదలిస్తే ఆ తీర్మానాలు చాలవా? అయినా, రెండు దేశాల విషయమై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ బాహాటంగా ప్రకటిస్తున్నదేమిటి? తాము రెండు దేశాల సూత్రాన్ని అంగీకరించబోము. వెస్ట్ బ్యాంక్ అనేది విడిగా ఏమీ లేదు గనుక ఆ ప్రాంతం ఇజ్రాయెల్‌లో భాగమే. గాజాకు పూర్తి స్వాతంత్ర్యం ఉండదు. అక్కడ హమాస్‌ను అంతం చేసిన తర్వాత కొత్త పరిపాలనా వ్యవస్థ తమ పర్యవేక్షణలోనే ఉంటుంది. భద్రతాపరమైన సైనిక నియంత్రణ కూడా తమదే. నెతన్యాహూ వైఖరి ఇంత స్పష్టంగా కనిపిస్తూ, ఆరుమాసాల గడిచినాక పరిస్థితి ఏమిటో ఎవరికీ తెలియనపుడు, ఈ తీర్మానానికి, చర్చలకు అర్థం ఏమైనా ఉంటుందా?

## మరో ప్రపంచ యుద్ధానికి అమెరికా ఆజ్యం




నాలుగేండ్లు అమెరికాను శాసించిన కురువృద్ధ రాజకీయ నాయకుడు జో బైడెన్ జనవరిలో శ్వేతసౌధం నుంచి నిష్క్రమించబోతూ ప్రపంచాన్ని సంకటస్థితిలోకి నెట్టారు. ఉక్రెయిన్‌ను ఉసిగొల్పి రష్యాపై ఊహించని రీతిలో దాడులకు ప్రేరేపించారు. ఇప్పటికే అమెరికా నేతృత్వంలోని నాటో దేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తూ రష్యాను అడ్డుకునే సాహసం చేస్తున్నాయి. భారత్ లాంటి దేశాల సహకారంతో యుద్ధం పరిసమాప్తి కాబోతున్న సంకేతాలు వెలువడుతున్న తరుణంలో నింగి విరిగి నేల మీదపడ్డ చందంగా రష్యాపై ఉక్రెయిన్ లాంగ్ రేంజ్ మిస్సైళ్లను కురిపించి అతి పెద్ద సాహసానికే ఒడిగట్టిందనే చెప్పాలి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ఎండ్‌కార్డు పడుతుందని ప్రపంచ దేశాలు భావిస్తున్న సందర్భంలో జో బైడెన్ రష్యాపట్ల ఇంతగా అక్కసును వెళ్లగ్రక్కుతూ ఉక్రెయిన్‌కు ఊతమిస్తూ, రష్యాపై తీవ్రమైన దాడులకు ప్రేరేపించడం బాధ్యతారాహిత్యం. రాజనీతిజ్ఞుడిగా పేరొందిన బైడెన్ ఇలాంటి యుద్ధోన్మాద చర్యలకు ప్రోత్సాహమివ్వడం సముచితం కాదు. అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారిన ఉక్రెయిన్ రాబోవు విపత్కర పరిణామాలను గమనించకుండా రష్యాపై దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయోగించి రష్యా అహాన్ని దెబ్బతీసింది. దెబ్బతిన్న బెబ్బులిలా రెచ్చిపోయిన రష్యా ఉక్రెయిన్‌పై ఖండాంతర క్షిపణిని ప్రయోగించింది. పైగా రష్యా తన అణ్వస్త్ర విధానంలో కూడా మార్పులు చేసింది. తమ దేశానికి వ్యతిరేకంగా ఏ దేశమైనా అణ్వాయుధాలు అందచేస్తే తాను అణ్వాయుధాలను ప్రయోగిస్తానని నిర్ద్వంద్వంగా ప్రకటించింది. ఇప్పటి వరకు రష్యా- ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధం వలన ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం మాత్రమే ఏర్పడింది. ఈ ఆర్థిక మాంద్య నుండి పలు దేశాలు నెమ్మదిగా కోలుకుంటున్న దశలో అమెరికా ధోరణి రష్యా ఆగ్రహానికి కారణమైనది. ఉక్రెయిన్ క్షిపణి దాడులు రష్యాను అణుయుద్ధానికి ఉసిగొల్పింది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో హీరోషిమా, నాగసాకి నగరాలపై ప్రయోగించిన అణు బాంబుల వలన జరిగిన విధ్వంసాన్ని తలచుకుంటే ఇప్పటికీ ఒళ్లు జలదరించక మానదు. 80 సంవత్సరాల క్రితం జరిగిన నాటి సంఘటన చరిత్రలో ఒక భయానకమైన సంఘటనా మిగిలిపోయింది. రష్యా- ఉక్రెయిన్ల మధ్య వెయ్యి రోజులుగా సాగిన సుదీర్ఘ యుద్ధం పరిసమాప్తం కాబోతున్నదని ఊహించి, ఊపిరి పీల్చుకుంటున్న ప్రపంచానికి తాజా అణు యుద్ధ ప్రకటనలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. లాంగ్ రేంజ్ మిస్సైల్స్ ప్రయోగంపై మండిపడ్డ రష్యా ఉక్రెయిన్‌పై ఐసిబియమ్ ప్రయోగించడం ఇరు దేశాల మధ్య రగులుతున్న రావణ కాష్ఠానికి పరాకాష్ఠగా పేర్కొనవచ్చు.రష్యా ఉక్రెయిన్‌పై అణుయుద్ధానికి దిగితే ప్రపంచ దేశాలు రెండుగా చీలిపోయి రష్యా ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కాస్తా అమెరికా, రష్యాల మధ్య యుద్ధంగా రూపాంతరం చెందుతుంది. తద్వారా మూడవ ప్రపంచ యుద్ధం కూడా సంభవించే అవకాశం కూడా ఉంది. ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి ముగింపు పలుకుతానని ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్‌ను ఇరుకున పెట్టడానికి జో బైడెన్ పన్నిన వ్యూహ ఫలితమే ప్రస్తుత సంక్షోభానికి కారణం. బాధ్యతాయుతమైన పదవుల్లో కొనసాగుతూ, ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చే పరిస్థితులను కల్పించడం రాజనీతిజ్ఞత అనిపించుకోదు. ఇప్పటికే అమెరికా ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చుతూ, మోయలేనంత అపకీర్తిని మూటగట్టుకుని ప్రపంచ ప్రజల దృష్టిలో తన స్థానాన్ని, గౌరవాన్ని దిగజార్చుకుంది. ఇప్పటికే ఇజ్రాయిల్- గాజా, ఇరాన్- ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంటే, రష్యా- ఉక్రెయిన్ల మధ్య సుదీర్ఘంగా సాగుతున్న యుద్ధం బైడెన్ వలన కొత్త రూపం సంతరించుకుంది. అణ్వస్త్ర సామర్థ్యం లేని ఉక్రెయిన్‌కు అణ్వాయుధాలను, అత్యంత శక్తివంతమైన ఆయుధాలను అందించడం ద్వారా బలమైన ఆయుధ అణ్వస్త్ర సామర్థ్యం గల రష్యాను ఓడించాలని అమెరికా వ్యూహాలు పన్నడం ద్వారా మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే పరిస్థితులను కల్పిస్తున్నది. ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధాన్ని సజీవంగా ఉంచడానికి అమెరికా ప్రయత్నాలు చేయడం క్షమార్హం కాదు. ప్రజలు మెచ్చే చర్య కాబోదు. శాంతికాముక దేశాలు సైతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధానికి భీతిల్లుతున్నాయి.

## జాస్వామ్యం ముసుగులో ఓ నియంత



'డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా ప్రబలుతున్న తప్పుడు సమాచారం వ్యక్తిగత స్వేచ్ఛకు, మానవ హక్కులకు, ప్రజాస్వామ్యానికి పెను విఘాతంగా మారుతోంది. వాటిని అరికట్టవలసిన బాధ్యత ప్రజాస్వామిక దేశాలపై ఉంది' ఈ మాటలన్నది మరెవరో కాదు, ఊహించని విధంగా దేశంలో ఎమర్జెన్సీ మార్షల్ లా విధించి ప్రజాస్వామిక హక్కులను హరించిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్. మొన్న మార్చిలో సియోల్‌లో ప్రజాస్వామిక సదస్సును నిర్వహించి, దేదేశాల ప్రతినిధుల ఎదుట ప్రజాస్వామ్యం గొప్పదనం గురించి నొక్కి వక్కాణించిన ఈ మహానేత.. విపక్ష పార్టీలు పొరుగున ఉన్న ఉత్తర కొరియాతో చేతులు కలిపి, తన ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్ర పన్నుతున్నాయనే అభియోగంతో ఉన్నట్టుండి దేశంలో అత్యయిక స్థితిని విధించి, కొరియన్లనే కాదు, ప్రపంచ దేశాలను సైతం నివ్వెరపోయేలా చేశారు. యూన్ తీసుకున్న ఈ ఏకపక్ష, ఆకస్మిక నిర్ణయం సొంత పార్టీ అయిన పీపుల్ పవర్ పార్టీ నేతలనే విస్మయానికి గురి చేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ దుందుడుకు, అనాలోచిత చర్య ద్వారా యూన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. మార్షల్ లా విధించిన మరుక్షణమే చట్టసభలకు చెందిన అధికార, విపక్ష సభ్యులు అప్రమత్తమయ్యారు. అప్పటికే వీధుల్లో తిరుగాడుతున్న యుద్ధ ట్యాంకుల్ని, తుపాకులు చేతబట్టి పహారా కాస్తున్న సైనికులను తప్పించుకుని, జాతీయ అసెంబ్లీ గోడలు దూకి లోపలకు ప్రవేశించి, యూన్ పై అభిశంసన తీర్మానాన్ని ఆమోదించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఈ తీర్మానం 190–0 తో నెగ్గిందంటే యూన్ మార్షల్ లా నిర్ణయాన్ని ఎంత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అత్యయిక పరిస్థితిని నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, సైనికులను ఎదిరించి, నిరసన ప్రదర్శనలకు దిగారు. దీంతో ఎమర్జెన్సీ విధించిన ఆరు గంటల లోగానే తన నిర్ణయాన్ని యూన్ వెనక్కు తీసుకోవలసి వచ్చింది. అంతేకాదు, మరొకసారి ఇలాంటి తప్పు చేయనంటూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. రెండేళ్ల క్రితం అరకొర మెజారిటీతో గెలిచి అధ్యక్ష పదవిని చేపట్టిన యూన్.. పాలనపై పట్టు సాధించలేక అవస్థ పడుతున్నారు. జాతీయ అసెంబ్లీలో మెజారిటీ స్థానాలను విపక్ష డెమొక్రాటిక్ పార్టీ గెలుచుకుని, యూన్‌కు పక్కలో బల్లెంలా మారింది. దీనికితోడు ఇటీవల జరిగిన పలు సంఘటనలు అధ్యక్షుడి పాలనా సామర్థ్యాన్ని ప్రజలలో పలుచన చేశాయి. యూన్ పదవి చేపట్టిన కొన్ని నెలలకే రాజధాని సియోల్‌లో జరిగిన హాలోవీన్ ఉత్సవంలో తొక్కిసలాట జరిగి, దాదాపు 160 మంది మరణించారు. సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందంటూ యూన్‌ను విపక్షాలు తూర్పారబట్టాయి. ఈ ఏడాది ఆరంభంలో పని గంటల భారం ఎక్కువైందంటూ డాక్టర్లు సమ్మెకు దిగడం, తాజాగా యూన్ భార్య ఖరీదైన ఒక హ్యాండ్ బ్యాగ్‌ను బహుమతిగా స్వీకరించడం వంటివి ఆయన ప్రతిష్ఠను మసకబార్చాయి. దేశంలో రానురాను ఆకాశాన్నంటుతున్న నిరుద్యోగితకు ముకుతాడు వేయడంలోనూ యూన్ విఫలమవడం ప్రతిపక్షాల చేతికి ఆయుధంగా మారింది. చట్టసభల్లో అధికార పక్షం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలలో తన ప్రతిష్ఠ మసకబారేలా చేస్తున్న విపక్ష నేతలను జైలుపాలు చేసే దురుద్దేశంతో విధించిన అత్యయిక పరిస్థితి యూన్ మెడకు పాములా చుట్టుకుంది. నియంతల అరాచక పాలనలో పడరానిపాట్లు పడిన దక్షిణ కొరియా ప్రజలకు ఎమర్జెన్సీ పేరు చెబితే వెన్నులో వణుకు పుట్టుకొస్తుంది. యూన్ పాలన ప్రజాకంటకంగా ఉన్నప్పటికీ సహించిన సామాన్య జనం ఊహించని విధంగా ఎమర్జెన్సీ విధించడంతో పాత రోజులను జ్ఞప్తికి తెచ్చుకుని అప్రమత్తమయ్యారు. జనాభీష్టానికి ప్రజాప్రతినిధుల మద్దతుతోడు కావడంతో యూన్ తోక ముడవక తప్పలేదు. అయితే విపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం వీగిపోవడం తాజా పరిణామం. తీర్మానం గెలవాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉండగా, ఐదు ఓట్ల తేడాతో ఈ తీర్మానం వీగిపోయినట్లు జాతీయ అసెంబ్లీ స్పీకర్ ప్రకటించారు. ఇప్పటికిప్పుడు అవిశ్వాస తీర్మానం గెలిస్తే, ఎన్నికలు తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అదే జరిగితే, అధికార పీపుల్ పవర్ పార్టీకి ఎన్నికల్లో పరాభవం తప్పదని పసిగట్టిన అధికారపక్ష సభ్యులు తీర్మానంపై ఓటింగ్‌ను బహిష్కరించారు. ఈ నేపథ్యంలో మరొకమారు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడతామని విపక్ష సభ్యులు చెప్పడాన్ని బట్టి, యూన్‌కు ముప్పు తప్పిందని అనుకోవడానికి వీలు లేదు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని మన్నించి యూన్ పదవి నుంచి తప్పుకుంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినవారవుతారు.



యూన్ సుక్ యోల్

## ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



**హైదరాబాద్, :** ఆరు గ్యారెంటీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్ కోట్ల కొద్ది అప్పులు చేశారని ఆరోపించారు. నేడు అప్పులను తీర్చేందుకు కాంగ్రెస్ సర్కార్ బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ.. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే సంక్షేమ పతకాలను అమలు చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించేలా మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేశామని తెలిపారు. రూ.500లకే సిలిండర్ అందజేస్తున్నామని వెల్లడించారు జగ్గారెడ్డి. ఒకే దఫాలో రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఇచ్చిన హామీలపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని.. వారి దొంగ మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు.

## "నిన్ను వదిలిపెట్టేదేలేదు"..
## విజయసాయిరెడ్డికి హెూంమంత్రి అనిత వార్నింగ్



**అమరావతి,:** సోమవారం విజయవాడ సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి ఖైదీలతో ముఖాముఖి నిర్వహించారు హెూంమంత్రి వంగలపూడి అనిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి రావడం జరిగిందన్నారు. జైలులో మౌలిక వసతులపై ఆరా తీశామని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేయడం జరిగిందన్నారు. జైలు అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుందని.. రెండు రోజులలో నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని అన్నారు హెూంమంత్రి. ఖైదీని ఖైదీలా, ముద్దాయిని ముద్దాయిలా చూడాలన్నారు. తమ తప్పులు బయటపడుతున్నాయన్న భయంతోనే విజయసాయిరెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు హెూంమంత్రి అనిత. విజయసాయిరెడ్డి తన స్థాయి, వయసును మరిచిపోయి ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. "నిన్ను మాత్రం వదిలిపెట్టేదే లేదు" అని విజయసాయిరెడ్డికి వార్నింగ్ ఇచ్చారు హెూంమంత్రి. విజయసాయి రెడ్డి పై తప్పకుండా కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## అదానీ టీషర్ట్ ధరిస్తే..
## రాహుల్ ను పార్లమెంట్ లోకి అనుమతించారు



**హైదరాబాద్, :** శాసనసభ సమావేశాలు సజావుగా జరగకుండా చేయాలని పాలకపక్షం కుట్ర పన్నిందన్నారు మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి. తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్షం సభకు రాకుండా చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. శాసనసభ బయటే ప్రధాన ప్రతిపక్షమైన మమ్మల్ని అడ్డగించడం దారుణం అని.. ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. మేము అదానీ - రేవంత్ ఉన్న టీషర్ట్ వేసుకుని సభకు పోతే తప్పేంటని ప్రశ్నించారు. మేము ఏ బట్టలు వేసుకుని రావాలనేది స్పీకర్ చెబుతారా..? అని ప్రశ్నించారు జగదీశ్ రెడ్డి. పార్లమెంటులో రోజూ రాహుల్.. అదానీ దుర్మార్గాల మీదనే మాట్లాడుతున్నాడని.. ఇక్కడ రేవంత్ - అదానీని వెనుకేసుకు వస్తున్నాడని ఆరోపించారు. అదానీకి తెలంగాణ సంపద దోచిపెట్టేందుకు రేవంత్ కుట్ర పన్నాడన్నారు జగదీష్ రెడ్డి. రామన్న పేట సిమెంట్ ఫ్యాక్టరీ, లగచర్లలో పరిశ్రమలు అదానీ కోసమేనని అన్నారు. రాహుల్ కూడా అదానీ టీ షర్ట్ ధరిస్తే పార్లమెంటు లోకి అనుమతించారు.. కానీ ఇక్కడ ఎందుకు అనుమతించరని నిలదీశారు. రాహుల్ గాంధీనే తాము అనుసరించామన్నారు. ఉభయ సభలు రేవంత్ నడువుతున్నాడా..? స్పీకర్, కౌన్సిల్ చైర్మన్ నడుపుతున్నారా..? అని ప్రశ్నించారు జగదీశ్ రెడ్డి. రాహుల్ ది ఒప్పు అయితే.. మేము చేసింది తప్పని స్పీకర్, చైర్మన్ ఎలా అంటారన్నారు. ప్రజా సమస్యలను బీఆర్ఎస్ సభలో లేవనెత్తకుండా చేయాలని ప్రభుత్వం మమ్మల్ని అడ్డుకుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రకటన డిసెంబర్ 9 న ఎలా వచ్చిందో అందరికీ తెలుసన్నారు జగదీశ్ రెడ్డి.

## తెలంగాణ అసెంబ్లీ ఈనెల 16కి వాయిదా




**హైదరాబాద్, :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 16కి వాయిదా పడ్డాయి. శాసన మండలిని కూడా డిసెంబర్ 16వ తేదీ వరకు వాయిదా వేశారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ భేటీలో అసెంబ్లీ సమావేశాల తదుపరి కార్యకలాపాలపై నిర్ణయం తీసుకోనున్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఇవాళ సాయంత్రం 6.05 గంటలకు ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే. అయితే విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా అసెంబ్లీలో చర్చ జరిగింది. అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే మంత్రులు ప్రోటోకాల్ పాటించడం లేదని బీజేపీ ఎమ్మెల్యే పాడి రాకేష్ రెడ్డి తెలిపారు. నేను శాసన సభ్యుడినా కాదా? నేను అసెంబ్లీలో మాట్లడకూడదా? మంత్రులంటే మాకు అభిమానం.. అలానే మా మీద కూడా అభిమానం ఉండాలి కదా..? అని ప్రశ్నించారు. శాసన సభ్యుడినే కాదంటే మాట్లాడటం ఎందుకు..? అని ప్రశ్నించారు. మరోవైపు కేసీఆర్ ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి రావాలి అంటూ నోరు జారారు కాంగ్రెస్ విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్.

## తెలంగాణ తల్లి విగ్రహ వివరించిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, :** తెలంగాణ తల్లి అంటే ఒక భావన కాదని.. తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల బిడ్డల భావోద్వేగం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం శాసనమండలిలో తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన పై ప్రకటన పై విడుదల చేశారు. ఆ ప్రకటనలో తెలంగాణ తల్లి విగ్రహం స్వేచ్ఛ కోసం పిడికిళ్లు బిగించి సకలజనులు ఒక్కటే అని గర్జించిన ఉద్వేగం కనిపిస్తుందన్నారు. తెలంగాణ తల్లి నిలుచున్న పీఠం మన చరిత్రకు అద్దం పట్టేలా రూపొందించామని తెలిపారు. తెలంగాణ చిరునామాని ఉద్యమాలను, పోరాటాలను, అమర వీరుల ఆత్మబలి దానాలను దీనికి సంకేతంగా పీఠంలో బిగించిన పిడికిళ్లను రూపొందించామని ప్రకటించారు. పోరాట యోదులు చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ఎంతో హుందాగా మన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు. ఈ విగ్రహం తెలంగాన జాతి భావనకు జీవం పోసిందని.. మన సంస్కృతి సాంప్రదాయాలకు, నిలువుటద్దంగా ఉందన్నారు. తెలంగాణ చరిత్రను పరిగణలోకి తీసుకొని నిండైన రూపాన్ని ఇచ్చామని వివరించారు భట్టి విక్రమార్క.

# తెలుగువారి జీవధారకు 69 వసంతాలు

## 70 వ ఏడాదిలోకి ప్రవేశిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్
## ప్రజా సౌభాగ్య మందిరానికి శంకుస్థాపన చేస్తున్నానని చెప్పిన నెహ్రూ



విజయపురిసౌత్: నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రేపటితో 69 ఏళ్లు నిండుతాయి. ఆనాడు నెహ్రూ కన్న కలలను నిజం చేస్తూ కోట్లాది మంది ప్రజలకు జీవనాధారంగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అన్నపూర్ణగా ఆధునిక దేవాలయంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు విరాజిల్లుతోంది. 1955 డిసెంబర్ 10న ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనాడు నాగార్జున సాగరానికి నేనిక్కడ జరిపే శంకుస్థాపనను పవిత్రకార్యంగా పరిగణిస్తున్నాను. ఇది భారత ప్రజాసౌభాగ్య మందిరానికి జరుగుతున్న శంకుస్థాపన. ఈనాడు మనం ఆసేతుహిమాచల పర్యంతం నిర్మించుకుంటున్న నముదేువాలయాలకు ఇది చిహ్నం' అని అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో పూర్తిస్థాయిలో మానవశక్తితో నిర్మితమైన ప్రాజెక్టు నాగార్జునసాగర్. సాగునీటి కోసం కుడి, ఎడమ కాలువలను నిర్మించారు. కుడికాలువను జవహర్ కాలువగా, ఎడమకాలువను లాల్‌బహదూర్ కాలువగా పిలుస్తారు. జవహర్ కాలువ సాగర్ రిజర్వాయర్ నుంచి ఆనకట్టకు కుడివైపు నుంచి ప్రారంభమవుతుంది. ఈ కాలువ పనులను అప్పటి ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబర్ 10న ప్రారంభించారు. దక్షిణ విజయపురి (రైట్‌బ్యాంకు) వద్ద ఈ కాలువ సొరంగ మార్గం ద్వారా ప్రారంభమై 392 కిలో మీటర్లు ప్రయాణిస్తుంది. ఈ కాలువ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11లక్షల 74వేల 874 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారు. 132 టీఎంసీల నీటిని కేటాయించారు. రిజర్వాయర్ ఎడమవైపు నుంచి ప్రారంభమయ్యే కాలువకే లాల్‌బహదూర్ కెనాల్ అని పేరు. ఈ కాలువ పొట్టిచెలమ నుంచి చలకుర్తి వరకు సొరంగ మార్గం ద్వారా ప్రయాణిస్తుంది. ఈ కాలువ నిర్మాణాన్ని ఆనాటి గవర్నర్ భీమ్‌సేన్ సచార్ 1959లో ప్రారంభించారు. ఈ కాలువ పొడవు 349కిలోమీటర్లు. ఈ కాలువ కింద 10 లక్షల 37వేల 796 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారు. 132 టీఎంసీల నీటిని కేటాయించారు. రిజర్వాయర్ నీటిమట్టం 489 అడుగుల పైన ఉన్నప్పుడు కుడికాలువలాగే ఈ కాలువకు కూడా నీటిని విడుదల చేయవచ్చు. సాగర్ ప్రాజెక్టు ఒకసారి నిండితే ప్రభుత్వానికి 20 వేల కోట్ల రూపాయలకు పైచిలుకు ఆదాయం వస్తుందని అంచనా. 1967 ఆగస్టు 4న నాటి ప్రధాని ఇందిరాగాంధీ కుడి, ఎడమ కాలువలకు నీటిని వదిలారు.

**సాగర్ జలాశయం విస్తీర్ణం,110 చదరపు మైళ్లు**
**గరిష్ట నీటిమట్టం 590 అడుగులు**
**డెడ్ స్టోరేజి లెవల్ 490 అడుగులు**
**నీటి నిల్వ 408.24 టీఎంసీలు (ప్రస్తుతం పూడిక నిండటంతో 312.0. టీఎంసీలు)**
**డెడ్‌స్టోరేజినీరు 179.16 టీఎంసీలు (ప్రస్తుతం పూడిక నిండటంతో 168 టీఎంసీలు)**
**నీటివిడుదలకు కనీస నీటిమట్టం 510 అడుగులు**

# లెక్కలు, చిక్కులు



లెక్కల్లో ఎంత పండితుడైనా ఓడిపోయే చిక్కులెక్కలు ఉంటూనే ఉంటాయిబీ లెక్క తప్పే సందర్భాలు మనిషికి ఎదురవుతూనే ఉంటాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి 'వడ్లగింజలు' కథే చూడండిబీ అందులో శంకరప్ప అనే చదరంగ నిపుణుడు అంతే ప్రవీణుడైన 'శ్రీ వత్సవాయి చతుర్భుజ తిమ్మజగపతి మహారాజులుంగారి' ఆట కట్టిస్తాడు. అప్పుడా మహారాజు, తన పెద్దాపురం రాజ్యంలో ఉన్నదేదైనా సమర్పించుకుంటాను, సెలవివ్వండని అడుగుతాడు. ఒక వడ్లగింజతో మొదలుపెట్టి చదరంగంలోని అరవై నాలుగు గడుల్లోనూ గింజల్ని రెట్టింపు చేస్తూపోతే ఎన్ని గింజలవుతాయో అన్ని ఇప్పించండని శంకరప్ప అడుగుతాడు. ఓస్, అంతేకదా అనుకున్న రాజుగారు లెక్క కట్టమని షరాబును ఆదేశిస్తాడు. పెద్దాపురం రాజ్యంలోనే కాదు, త్రిలింగదేశం మొత్తంలో నూరేళ్లపాటు పండించిన ధాన్యం కూడా ఆయనకు ఇవ్వడానికి సరిపోదని అతను సెలవిస్తాడు. మన లెక్కలనూ, అంచనాలనూ చిత్తు చేస్తున్నవాటిలో జనాభా సమస్య ఒకటి. ఆ లెక్క కూడా దాదాపు ఇలాగే మనల్ని చిక్కుల కీకారణ్యంలోకి తీసుకెళ్ళి విడిచిపెడుతుంది. ప్రపంచం మహాజనసాగరంగా మారుతున్న వైనాన్ని గమనించి దానిని ఎలా ఈదాలో ప్రణాళికలు వేయడం డెబ్బై ఏళ్లక్రితం మొదలుపెట్టాం. ఏవో కొంద గుర్తులు పెట్టుకుని, సంకల్పాలు చెప్పుకుని ఈదడమైతే ప్రారంభించాం కానీ, జనసముద్రం విస్తరిస్తూనే ఉంది. ఒక జంటకు ఇద్దరనే నినాదంతో ప్రారంభించి చివరికి ఒక్కరే చాలనుకోవడానికి అలవాటుపడ్డాం. ఇంతలోనే ఈ లెక్క మారిపోతోందిబీ ఒకరూ, ఇద్దరితో సరిపెడితే ప్రమాదంలో పడతాం, ముగ్గురు, నలుగురిని కని తీరాలన్న నినాదం మన దగ్గర ఇప్పుడిప్పుడే శ్రుతి పెంచుకుంటోంది. దీనికి ఎవరి కారణాలు వారికే ఉన్నాయి. ఉదాహరణకు, ఒకరూ, ఇద్దరితో సరిపెడితే క్రమంగా వృద్ధుల సంఖ్య పెరిగి, యువకుల సంఖ్య తగ్గి అభివృద్ధికి తోడ్పడే విలువైన మానవ వనరుకు కొరత వస్తుందన్నది ఒక కారణం. పెరిగిన జనాభాను బట్టి లోక్ సభ, శాసన సభల్లోని స్థానాల సంఖ్యను పెంచుకోవలసి ఉంటుంది కనుక, అందువల్ల జననాలను నియంత్రించని ఉత్తరాది రాష్ట్రాలలో స్థానాల సంఖ్య పెరిగి, అన్నింటిలోనూ వారిదే పై చేయిగా మారుతుందనీబీ దానితో జననాలను నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం జరిగి, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నది మరో కారణం. నియంత్రణను పాటించిన అధిక సంఖ్యాక మతస్థులను మించి నియంత్రణను పాటించని అల్పసంఖ్యాక మతస్థుల సంఖ్య పెరిగిపోతుందన్నది మరికొందరు ముందుకు తెచ్చే కారణం. కారణమేదైనా నినాదం మారుతుండడం నిజం. రెండు లక్షల సంవత్సరాల క్రితం ఆఫ్రికాలో 'హెూమో సేపియన్స్' అనే ఆధునిక మానవుడు అవతరించడంతో మొదలుపెట్టి ఇప్పటివరకూ వస్తే జనాభా గణాంకాలు చిక్కులెక్కలుగానే కాదు చిత్రవిచిత్రాలుగానూ రూపుకడతాయి. హెూమోసేపియన్స్ తొలి వృద్ధి రేటు కేవలం 0. 011 శాతం అయితే, ఆ శాతం ఏ కొంచెమైనా పెరుగుతూ 19వ శతాబ్ది ప్రారంభానికి వందకోట్లకు చేరడానికి వేల సంవత్సరాలు పట్టింది. అప్పటి నుంచి అది పెరుగుతూనే ఉండి, అతి స్వల్ప కాలంలోనే ఏడువందల కోట్లకు చేరింది. మరో ఇరవయ్యేళ్లలో తొమ్మిది వందల కోట్లకు చేరుతుందని అంచనా. సమస్యను ఐక్యరాజ్యసమితి తన చేతుల్లోకి తీసుకుని పరిష్కరించడానికి ఎన్ని ప్రణాళికలు వేసి, ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా సమస్య ఎందుకు విషమిస్తూనే ఉందంటే, అభివృద్ధిలో దేశాల మధ్య తేడాలు, పేద, ధనిక వ్యత్యాసాలు మొదలైనవి కారణం. పారిశ్రామిక విప్లవానికి లానే జనాభావృద్ధికీ, క్షీణతకూ కూడా యూరప్ తొలి ప్రయోగశాల అయింది. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధీ, దానితోపాటే ఆహార పుష్కలత్వం, చదువూ సంధ్యా పెరగడంతోనే యూరప్ లో జనాభా పెరిగి క్రమంగా క్షీణిస్తూనూ వచ్చింది. సరిగ్గా ఇవే కారణాలతో వర్ధమానదేశాలలో కూడా జనాభా పెరగడం, ఆ తర్వాత క్షీణించడం మొదలైంది కానీ వృద్ధి రేటుకు ఆ క్షీణత రేటు తులతూగడం లేదు. యూరప్ తర్వాత ఆసియాదేశాలు జనాభావృద్ధిలో అగ్రస్థానానికి వస్తే, ఇప్పుడా ఘనతను ఆఫ్రికా దేశాలు చేజిక్కించుకోబోతున్నాయి. ఇక్కడొక ఆసక్తికర వివరం ఏమిటంటే, 1950లలో మొత్తం ఆసియా దేశాల జనాభా 140 కోట్లు అయితే ఇప్పుడు దానిని కూడా మించిన జనాభా ఒక్క మన దేశంలోనే ఉంది. అభివృద్ధికీ, ఆహార పుష్కలత్వానికీ, జనాభా వృద్ధికీ ఉన్న పీటముడిని మన ప్రాచీనులు సైతం గుర్తించారనడానికి మహాభారతమే సాక్ష్యం. పెరిగిన జనాభా భారాన్ని మోయలేకపోతున్నానని భూదేవి మొరపెట్టుకున్నప్పుడు, ఆహార లభ్యత వల్ల జనాభా పెరిగిందని, త్వరలోనే కురుపాండవుల మధ్య యుద్ధమొచ్చి పెద్ద ఎత్తున జననష్టం జరిగి నీ భారం తగ్గుతుందని చెప్పి బ్రహ్మ ఆమెను ఊరడిస్తాడు. విశేషమేమిటంటే, 18వ శతాబ్ది చివరినాటికి యూరప్ అనుభవాన్ని గమనించిన థామస్ రాబర్ట్ మాల్తస్ అనే ఆర్థికవేత్త కూడా ఆహార లభ్యతకూ జనాభావృద్ధికీ ఉన్న సంబంధాన్ని నొక్కి చెప్పి, రోగాలు, కరవు కాటకాలు, యుద్ధాలే దానిని నియంత్రిస్తాయంటాడు. అలాంటి విధ్వంసక మార్గంలో కాకుండా విద్యా, విజ్ఞానాల ఊతతో జనమహాసాగరాన్ని ఈదడానికి మనం ఉపక్రమించి ఇంకా అందులోనే మునిగితేలుతున్నాం. ఇంతలోనే నినాదం మారిపోయి సమస్యను మళ్ళీ మొదటికి తెస్తోందిబీ అదీ సంగతి!

# తెలంగాణ తల్లికి అవమానం



నాడు తెలంగాణ ఉద్యమంపై, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ ఆనవాళ్లపై, అస్తిత్వంపై, ఆత్మగౌరవంపై కర్కశంగా దాడి చేస్తున్నారు. పేనుకు పెత్తనం ఇస్తే నెత్తంతా కొరిగిందన్నట్టున్నది ప్రస్తుతం తెలంగాణ పరిస్థితి. తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు ఎంతో మేధోమథనం చేసి సిరి సంపదలకు నెలవైన తెలంగాణ నేలకు తల్లి రూపాన్నిచ్చారు. ఆ తల్లి మెడలో కనకంబు మణిహారం, ఓ చేతిలో జొన్న కంకి, మరో చేతిలో తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ, నెత్తిన బంగారు కిరీటం పెట్టి మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, రాజసం ఉట్టిపడేలా, చూస్తేనే చేతులెత్తి మొక్కేలా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార అహంతో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని శక్తి హీనంగా, పేదరికం ఉట్టిపడేలా రూపొందించారు. పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలనేవి దైవాధీనం. కానీ, మన తల్లి కలలో సైతం ఉన్నతంగానే ఉండాలని కోరుకుంటామన్న విషయాన్ని ఆయన మరిచారు. ఏ కొడుకైనా తన తల్లిని ఉన్నతంగా గౌరవంగా చూడాలనే కలలు గంటాడు. అందుకు తగ్గట్టుగా శ్రమ పడి తన తల్లికి ఆభరణాలు, పట్టువస్త్రాలు సమకూర్చుతాడు. కానీ, రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి అంటే పేదరికానికి చిహ్నంగా ఉండాలన్న తీరులో రూపొందించారు. మన దేశంలోని 130 కోట్ల భారతీయులు కొలిచే భరతమాత సైతం నెత్తిన కిరీటంతో, ఆభరణాలతో, చేతిలో త్రిశూలంతో నిండుగా అమ్మతనం ఉట్టిపడే ఆహార్యంతో దర్శనమిస్తుంది. తెలుగు తల్లి కూడా అలాంటి ఆహార్యంతో ఉంటుంది. సంపద, శక్తి, సంస్కృతి తొణికిసలాడుతూ దర్శనమిచ్చే తెలంగాణ తల్లిని ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే దొరల తల్లి, ఉన్నత వర్గాల తల్లి అంటూ అత్యంత హేయంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తన అక్కసును వెళ్లగక్కారు. అన్నట్టుగానే ఇప్పుడు ఆ తల్లి రూపాన్ని మార్చేసి పైశాచికానందాన్ని పొందుతున్నారు. బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి తెలుసుకోవాల్సిన విషయం ఏమంటే తెలంగాణ సమాజం సిరిసంపదలను లక్ష్మీదేవిగా, శక్తిని ఆదిపరాశక్తి దుర్గామాతగా కొలుస్తుంది. తెలంగాణ తల్లి చేతిలో ఉండే బతుకమ్మ సబ్బండ వర్గాలు కలిసిమెలిసి జీవించాలన్న సాంస్కృతిక సందేశం ఇచ్చే చిహ్నం. అడవిలో సహజంగా పెరిగే తీరొక్క పూలను తెచ్చి మన ఆడబిడ్డలు అందమైన బతుకమ్మగా పేరుస్తారు. వాటన్నింటినీ ఒకచోట పేర్చి అందమైన బతుకమ్మకు రూపం పోస్తారు. అంతటి విశిష్టత గల బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయం చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసే ప్రయత్నమనే చెప్పాలి. తల్లి ఏ రూపాన ఉన్నా తల్లే. కానీ, రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఒక చేతిలో వరి, మొక్కజొన్న పంటను పెట్టి, మరో చేతిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల చిహ్నమైన హస్తం గుర్తుగా ప్రచారం కోసం ఉంచినట్టు రూపొందించారు. కొత్తగా కచేరీలో చేరిన వాడికి దీర్ఘాలు ఎక్కువ అన్నట్టు కాంగ్రెస్ ఆనవాళ్లను పదిలపర్చడం కోసం రేవంత్‌రెడ్డి పడుతున్న ఆరాటం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ సంస్కృతిపై, ఆత్మగౌరవంపై రేవంత్‌రెడ్డి వరుసగా దాడులు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకలైన కాకతీయ కళాతోరణాన్ని, హైదరాబాద్‌కు మకుటం లాంటి చార్మినార్‌ను తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి తొలగించేందుకు ప్రయత్నించి భంగపడ్డారు. ఉద్యమ సమయంలో మార్మోగిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి సమకూర్చిన సంగీతాన్ని మార్చారు. ఆ గేయం ఇప్పుడు సినీ పాట తరహాలో ఉన్నదని పలువురు మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కోసం కేటాయించిన స్థలంలో రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అత్యంత హేయనీయం. పద్నాలుగేండ్లు అహరహం పోరాడి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహా మనీషి కేసీఆర్. అంతేకాదు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లు పనిచేసి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన మహనీయుడు. అలాంటి మహెూన్నత వ్యక్తి ఆనవాళ్లు లేకుండా చేస్తానని తరచూ గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకోసం అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగానే తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు అనేక తంటాలు పడుతూ అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఆఖరికి తన అధికారాన్ని చాటుకోవడానికి అమ్మ రూపంపై కూడా దాడికి తెగబడుతున్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తూ రేవంత్‌రెడ్డి తన కురచ బుద్ధిని ప్రదర్శిస్తున్నారు. తల్లి రూపాన్ని మార్చడమంటే అది తెలంగాణ అమరవీరులకు జరిగిన అవమానంగానే భావించాలి. ఇలాంటి చిల్లర చేష్టలతో రాష్ట్రాన్ని పాలిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్‌రెడ్డి సాంస్కృతిక విధ్వంసకారుడిగా మిగిలిపోవడం ఖాయం. నాలుగేండ్ల తర్వాత మళ్లీ తెలంగాణ బిడ్డల పేగుబంధమైన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మన తెలంగాణ తల్లిని మనం అంగరంగ వైభవంగా పునఃప్రతిష్ఠించుకోవాలని ప్రతినబూనుదాం. జై తెలంగాణ!!